డివైడర్‌ను ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



రోడ్డు డివైడర్‌ను ఆటో ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం పట్టణంలో జరిగింది. ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం ..కొండమల్లేపల్లి సాగర్ రోడ్డుకు చెందిన మెగావత్ తావు (55) ఉదయం 6 గంటల సమయంలో అంగడిపేటకు వెళ్లేందుకు సాగర్ రోడ్డు వైపు నుంచి ఆటోను నడుపుతూ కొండమల్లేపల్లి చౌరస్తా సెంటర్ కు వస్తున్నాడు. చౌరస్తా సెంటర్ దగ్గరికి రాగానే నడిరోడ్డుపై ఉన్న కుక్కకు ఆటో తగిలి ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి రోడ్డు పై ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొనడంతో డ్రైవర్ తావు ఆటోలో నుంచి కింద పడిపోయి తలకు గాయాలయ్యాయి వెంటనే ఆటో డ్రైవర్‌ను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం | ఆగస్టు 06 , 2024 | www.navatelangana.com

రోలర్ స్కేటింగ్‌లో మిర్యాలగూడ విద్యార్థికి కాంస్య పతకం

నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్



హైద్రాబాద్‌లోని బాచుపల్లిలో నిర్వహించిన ఐదవ ఇంటర్ స్కూల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ 2024 పోటీల్లో మిర్యాలగూడ విద్యార్థి రాపోలు అశ్రిత్ కాంస్య పతకం సాధించాడు. పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుధీర్, మమత దంపతుల కుమారుడు అశ్రిత్ ఐదవ తరగతి చదువుతున్నాడు. చిన్నతనం నుంచే తల్లిదండ్రుల ప్రోత్సాహంతో స్కేటింగ్‌లో శిక్షణ పొందాడు. గతంలో పాఠశాల స్థాయిలో జిల్లా స్థాయిలో పలు బహుమతులు పొందారు. 11 ఏండ్లలోపు వయస్సు వారి విభాగంలో ప్రతిభచూపి పతకం సాధించాడు. పతకం సాధించిన అశ్రిత్‌ను పలువురు అభినందించారు.

సమస్యల వలయంలో తూర్పు పూలగూడెం

- అధ్వానంగా రహదారులు
- బురద మాయంగా గ్రామం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని కుంకుడు చెట్టు తండా పంచాయతీలోని తూర్పు పూలగూడెంలో సమస్యలు తాండవిస్తున్నాయి. 10 ఏండ్లుగా అక్కడ నివాసముండేవారు మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. గూడెంలో వివిధ కులాలకు చెందిన 50 కుటుంబాల వారు నివాసముంటున్నాయి. రెక్కాడితే గానీ డొ క్కాడని పరిస్థితి వీరిది. ప్రధానంగా తాగు నీరు, డ్రెయినేజీ, సమస్యలతో సతమత మవుతున్నారు.కాలనీలో ఐదు ప్రధాన వీధులకుగాను సిమెంట్ రోడ్డు వేసిన మురుగుకాలువలు అసంపూర్తిగా వదిలేశారు.వీధు ల్లో మురుగు కాలువలుపూర్తి స్థాయిలో నిర్మించకపోవడంతో మురుగు నీరు వీధుల్లోనే నిలిచి ఉంటోంది. కంపు, దోమలతో రోగాల బారిన పడుతు న్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్లకు ఇరువైపులా కంప చెట్లు పెరిగి పగలు, రేయి అని తేడా లేకుండా విషసర్పాలు సంచరిస్తాయని చెప్తున్నారు. కాలనీలోని ఐదువీధులలో ఉండగా మిషన్ భగీరథ నీళ్లు, 05 ఇండ్ల కు సరఫరా కాక తాగునిటీ కోసం ఉబ్బందులు పడుతున్నారు. కాలనీకి సాగర్ పైపు పలైన్ ఏర్పాటు చేసినప్పటికీ తాగు నీళ్లు సరిపడ వచ్చిన పాపాన పోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. చేసేది లేక బబుల్ నీటిని కొనుక్కొని తాగుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న రెండు డీప్ బోర్‌లలో ఒకటి చాలారోజుల క్రితమే మరమ్మతులకు గురైంది. మరో డీప్‌బోరు కూడా చెడిపోవడంతో నీటిని డ్రమ్ములలో నిల్వ చేసుకొని వాడుకుంటున్నామని తెలిపారు.అనే క సమస్యలతో ఇబ్బంది పడుతున్నా నాయకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పొలాలకు వెళ్లే రోడ్డు నిత్యం బురద మాయంగా మారి పొలం పనులకు బురద లో రాళ్లు వేసుకొని పోతున్నామని ఆవేదన వ్యకం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ సమస్యలు చాలా వున్నాయని వాటిని పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బురదలో రాళ్లు వేసుకొని వాటిపై నడచు కుంటూ వెళుతున్నాం

నార్ల శ్రీనివాస్.. రైతు..పడమటి పూల గూడెం

వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారి అధ్వానంగా వుంది. బురదలో రాళ్లు వేసుకొని పొలం పనులకు వెళుతున్నాము. మహిళలు చాలా మంది ఇంటికి వచ్చే టప్పుడు జారీ కిందపడి గాయాలైన సంఘటనలు చాలా జరిగాయి. గ్రామం మిషన్ భగీరథ నీళ్ల చాలా ఇండ్లకు రావడం లేదు. మురుగు కాలువలు అసంపూర్తి గా వదిలేశారు. విధులు బురదమయంగా మారాయి. మాగ్రామ సమస్యలు పరిష్కారం చేయాలని వేడుకుంటున్నాం.

రెండు పంటలకు సాగునీరందిస్తాం

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ ప్రాజక్ట్ ద్వారా ఈ ఏడాది పూర్తిస్థాయిలో రెండుపంటలకు సాగునీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ నీటి సామర్థ్యానికి చేరువలో ఉన్నందున సోమవారం ఆయన నాగార్జున సాగర్ ప్రాజక్ట్ క్రస్ట్ గేట్లను తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టు8 గేట్లను 5 ఫీట్ల మేర తెరవడం జరిగిందని, సాయంత్రం వరకు మొత్తం 14 గేట్లను తెరవనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇదివరకే నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ఎడమ కాలువ ద్వారా పూర్తిగా సాగు కోసం నీటిని వదలడం జరిగిందని, గత సంవత్సరం సాగునీరు లేనందున నీటిని వదలలేదని ,ఈసారి సాగునీటిని వదిలినందున ఆయకట్టు రైతులందరూ సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం రిజర్వాయర్లో ఉన్న నీటి సామర్థ్యం ఆధారంగా ఈ సంవత్సరం పంటలకు పూర్తిస్థాయిలో నీటిని అందించనున్నట్లు తెలిపారు. కాలువలకు సాగునీటిని కొంచెం కొంచెంగా విడుదల చేస్తున్నామన్నారు. ఎక్కడైనా కాలువలు బలహీనంగా ఉన్నచోట గుర్తించి వాటికి మరమ్మతులు చేస్తూ మూడు, నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో సాగునీటిని వదలనున్నట్లు చెప్పారు. అదేవిధంగా చెరువులను నింపుతామన్నారు. ఆయకట్టు రైతులందరూ సాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 584 అడుగుల మేర నీరు ఉందని, 14 గేట్ల ద్వారా రెండు లక్షల క్యూసెక్కుల నీటిని కిందికి వదిలేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తివేసినందున నది పరివాహక ప్రాంతంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా నదిలోకి స్నానానికి గాని, ఈతకు వెళ్లవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నది లోకి వెళ్ళవద్దని ,పశువులు ,గేదేలు, మేకల వంటి వాటిని నదిలోకి తీసుకువెళ్లకూడదని హెచ్చరించారు. ఆయన వెంట నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ,ఈఈ మల్లికార్జునరావు, తదితరులు ఉన్నారు .

రైతులకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటీఅమలు కాలే

- ఈనెల 26 నుండి 28 వరకు వ్యకాస రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు
- వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య



నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఆగస్టు 26, 27, 28 తేదీల్లో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య తెలిపారు.సోమవారం దొడ్డి కొమరయ్య భవన్లో బొజ్జ చిన్న వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 12 వేల ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా నేటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇంటి స్థలములేని లక్షలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వెస్తున్నారని ఆ విధానాన్ని వెంటనే విడనాడి అర్హత కలిగిన పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని అలాగే పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ కార్మిక రంగానికి ,ఉపాధి హామీ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు 15 శాతం కేటాయించాల్సి ఉండగా విస్మరించిందని తెలిపారు.వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించటానికి వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్యకర్తలకు, మరింత అవగాహన పెంచడం కోసం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతుల్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు దండంపల్లి సరోజ,కత్తుల లింగస్వామి, రవి నాయక్, పిల్లుట్ల సైదులు, నాయకులు మన్నె భిక్షం, అరూరి నరసింహ,కొమ్ము లక్ష్మయ్య, నాగయ్య, సాగర్ల మహేష్, పూలమ్మ పాల్గొన్నారు.

స్వచ్ఛదనం- పచ్చదనం ప్రతి ఒక్కరీ బాధ్యత

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ నియోజకవర్గం స్వచ్ఛదనం పచ్చదనంగా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.



సోమవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదరం- పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంతో పాటు మండలంలోని యాదగారిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ప్రారంభించి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనంలో పచ్చదనంలో తెలంగాణ రాష్ట్రంలోనే మిర్యాలగూడ మొదటి స్థానంలో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తిరునగరు భార్గవ్, ఆర్డీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరిశర్మ, మున్సిపల్, కమీషనర్ యూసుఫ్, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ -మునుగోడు

మునుగోడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు . మునుగోడు పట్టణంలోని చౌటుప్పల్ రోడ్డు నుండి నల్గొండ రోడ్డు వరకు 14 కోట్ల వ్యయంతో ఫుట్ పాత్, సెంట్రల్ లైటింగ్, డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు , మునుగోడు నుండి నాంపల్లి రోడ్డు వరకు 10 కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్, డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు ,మునుగోడు పట్టణంలో మూడు కోట్ల వ్యయంతో 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. మునుగోడు మండల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , తాసిల్దార్ నరేందర్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , మాజీ వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేపురెడ్డి సురేందర్ రెడ్డి , పాల్వాయి జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నాణ్యమైన సేవలు అందించాలి

- ఎమ్మెల్యే వీరేశం

నవ తెలంగాణ- కేతెపల్లి



హోటల్ యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని కొర్లపాహడ్ టోల్ ప్లాజా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మమ్మ రుచులు హోటల్" ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొజ్జసుందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా మాధవరెడ్డి బత్తుల దయాకర్ రెడ్డి ఎడ్ల రమేష్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రానికి స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రానికి నాతి లక్ష్మీనరసింహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నాతి శ్రీనివాసులు ద్వారా 40 వేల రూపాయల విలువైన గ్రూప్స్ -1 ,2 స్టడీ మెటీరియల్ డీఎస్పీ బైరు భాస్కర్ గౌడ్, చేతుల మీదిగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అడ్డంకులు తొలగించుకొని జీవితంలో ముందుకు ఎదగాలన్నారు. తాను మధ్యతరగతి కుటుంబంలో పుట్టి నల్గొండ లోనే చదువుకొని ఉద్యోగం సాధించినట్టు తెలిపారు. ఎంవీఎన్ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అనేకమంది ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. వివిధ రకాల సేవలు ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. స్టడీ మెటీరియల్ అందించిన ఎస్ఎల్ఎన్ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఫౌండేషన్ సభ్యులు నాతి స్వామి, నాతి గణేష్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఎన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి, టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూపతి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాటూరి బాలరాజు, పామనుగుల్ల అచ్చాలు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండ వెంకన్న, చౌగాని సీతారాములు, ప్రజాసంఘాల నాయకులు గంజి మురళి, నల్ప రాజు సైదులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కుమారుడు ఏఈఈ

- కష్ట పడ్డాడు..తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాడు...

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ జంకుతండ గ్రమాని చెందిన ధనవత్ తిరుపతి,రంగమ్మ దంపతుల కుమారుడు ధనవత కళ్యాణ్ నాయక్.తండ్రి హమాలీ కార్మికుడు తల్లి గృహిణి వ్యవసాయ పనులు చేస్తుంది.తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు చూసిన కుమారుడు ఎలాగైనా తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చాలని పట్టుదలతో చదవాడు.ఇటీవల టీజీపీఎస్సీ వెలువర్చిన ఏఈఈ పరీక్షా ఫలితాల్లో ర్యాంక్ సాధించి ఏఏఈ గా ఎంపికై నీటిపారుదల శాఖలో నియామకం అయ్యారు.కళ్యాణ్ నాయక్ పదవ తరగతి వరకూ కాకతీయ పాఠశాల మిర్యాలగూడలో చదవి 9జీపీఏ సాధించగా ఇంటర్ నారాయణ కాలేజీ కుంట్లూరు లో ఎంపీసీ చదవి 97.8శాతం మార్కు తో ఉత్తీర్ణుడు అయ్యాడు. బీటెక్ నిట్ సివిల్ ఇంజనీరింగ్ గా రాయపూర్ 8.17(జీపీఏ)తో పూర్తి చేశారు. ప్రస్తుతం ఎంటెక్‌ద్వితీయ సంవత్సరం ఉస్మానియా చదువుతూనే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి ఏఈఈ ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బంజారా ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

పోలీస్ గ్రీవెన్స్‌డేలో పలు ఫిర్యాదులను పరిష్కరించిన ఎస్పీ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పలు ఫిర్యాదులను పరిష్కరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 50 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత...

అనంతరం ఏఆర్ విభాగంలో పనిచేస్తు అనారోగ్య కారణంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ రతన్ లాల్ కుటుంబ సభ్యులకు భద్రతా ఎక్స్‌గ్రేషియా క్రింద 7,85,000 లక్షల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బి సూపర్డెంట్ సబిత, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు వడ్డీలేకుండా రూ.20లక్షలు రుణాలివ్వాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

మహిళలకు స్వయం సహాయ సంఘాల్లో వడ్డీలేకుండా రూ.20లక్షలు రుణాలివ్వాలని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. నల్లగొండ మండలం జీకే అన్నారంలో మైక్రోఫైనాన్స్‌లో రుణాలు తీసుకున్న సభ్యులతో సమావేశం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు మైక్రోఫైనాన్స్‌లో డబ్బులు తీసుకొని అధిక వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లో రూ.20క్షలు వడ్డీలేకుండా రుణాలివ్వాలని కోరారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం కింద 2500 అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన్న కేసీఆర్‌కిట్ పథకాన్ని కొనసాగించాలని, కల్యాణలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధనకార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ పాల్గొన్నారు.

మహిళలను అప్పుల ఊబిలో ముంచుతున్న బ్యాంకులను నిషేధించాలి

ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి

మహిళలు ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ మైక్రో ఫైనాన్స్ బారినపడి అప్పుల ఊబిలో మునిగిపోతున్నారని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బిటిఎస్ ప్రాంతంలో సోమవారం మహిళల మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా ఏ రకంగా అప్లోడ్‌లో కొట్టుకుపోతున్నారో సమగ్ర సర్వే ద్వారా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఇచ్చే పావలా వడ్డీ రుణాలు వడ్డీ లేకుండా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇవ్వకపోవడం వలన మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ సెక్టార్లను ఆశ్రయిస్తున్నారని దీనికి అత్యధిక ఖర్చుపెట్టి అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. పట్టణంలో ఫెడరల్ బ్యాంకు, బంధన్ బ్యాంకులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం వివిధ వృత్తి దారుల మహిళలకు ఆర్థిక సహాయం అందించడానికి లోన్లు ఇచ్చే పరిస్థితి లేదని బడ్జెట్లో కేటాయించి ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాల్సి అవసరముందన్నారు. మహిళలంతా ఐక్యమై మైక్రో ఫైనాన్స్ ఆగడాలను అరికట్టడానికి పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి పాల్గొన్నారు.

చెట్లను పెంచి వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలి

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-చిట్యాల

చెట్లను పెంచి వాతావరణ సమతుల్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉన్నదని రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన స్వచదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచకపోవడం, ఉన్న చెట్లను నరికి వేయడం వంటి కారణాలవల్ల వాతావరణ సమతుల్యాన్ని కాపాడడంలో విఫలమవుతున్నామని, అందువల్ల పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రతతో పాటు, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ కట్టడాల నిర్మాణం తదితర అంశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని అన్నారు. స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటినప్పుడే వాతావరణ సమతుల్యంతో పాటు, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు.అనంతరం విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి. వీరేందర్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి ,కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, జడల పూలమ్మ చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, గుడిపాటి లక్ష్మీనరసింహ, ఏళ్ల చంద్రశేఖర్ ,మేడిశెట్టి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు .

ఆర్‌అండ్‌బీ నిర్లక్ష్యం.. పంచాయతీ రాజ్ కు శాపం..

- నార్కట్ పల్లిలో పారిశుధ్యలోపం
- స్వచ్ఛదనం... పచ్చదనంలో మోక్షం లభించినా?

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్ పల్లి పట్టణంలో రహదారి విస్తరణలో ఆర్‌అండ్‌బి అధికారులను నిర్లక్ష్యం కాస్త గ్రామపంచాయతీ, పంచాయతీరాజ్ శాఖకు శాపంగా మారింది. విస్తరణలో భాగంగా పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా నిర్మాణం చేపట్టిన డ్రెయినేజీ సగం మధ్యలోనే ఆపేయడంతో రహదారి వెంటపడి చోట్లఆ సంపూర్ణగా నిర్మాణం ఉండడంతో కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి.. దోమలు పెరిగి వ్యాపారస్తులకు రోడ్డు వెంబడిన ఉన్న ఇండ్లలో వారికి దోమలు స్వైర విహారం చేసి విష జ్వరాలు. వేధిస్తున్నాయి.

నార్కట్ పల్లిలో పారిశుధ్య లోపం.

రహదారి విస్తరణ తనకి ఇష్టం వచ్చిన పద్ధతిలో చేసి 15 మాసాలుగా పూర్తయినప్పటికీ ఇప్పటికి పనులు పూర్తి కాలేదు . దీంతో రహదారి వెంబటి మురికి నీరు రోడ్డుపైకి వచ్చి బురద మయంగా మారుతుంది. అమ్మనుగోలు చౌరస్తా నుంచి మొదలుకొని తాసిల్దార్ కార్యాలయం వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుంది.

స్వచ్ఛదనం... పచ్చదనం లో మోక్షం లభించినా?

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుంచి ప్రారంభిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలోనైనా పట్టణంలో రోడ్డు వెంబడి డ్రెనేజీ పూర్తి చేసి పరిశుద్ధాన్ని మెరుగు పరుస్తారా? అనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతుంది. నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారస్తులు, ప్రజలు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛద నం కార్యక్రమంలో పూర్తి చేయాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా మురుగు కాలువలు

బై రోజు విశ్వరూప చారి



పట్టణంలో విస్తరణలో భాగంగా నిర్మించిన మురికి కాలువలు అసంపూర్తిగా నిర్మాణం చేపట్టడంతో ప్రమాదకరంగా మారి. ముఖ్యం ప్రమాదంలో వేసుకుంటున్నాయి. మురికి కాలువలు సందర్భంగా ఉండడంతో దోమలు స్వైరా విహారం చేసి వ్యాధులకు గురవుతున్నాం.

పశువైద్యశాలలో వనమహోత్సవం



నవతెలంగాణ- కోదాడరూరల్

పశుపోషకుల ఉపయోగార్థం 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు ఎస్సీ, ఎస్టీ కేటగిరి రైతుల కోసం అందుబాటులో ఉన్నాయఅని అసిస్టెంట్ డైరెక్టర్ డా పెంటయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని పశు వైద్యశాలలో వనమహోత్సవం పురస్కరించుకుని మామిడి, ఏగీస, జిత్రేగి మొక్కలు నాటి మాట్లాడారు.ప్రాంతీయ పశువైద్యశాల ప్రాంగణం హరితమయంతో వైద్యం కోసం వచ్చే పశుపోషకులకు పశువులకు నీడ, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకై మొక్కలు నాటి మాట్లాడినారు. రైతులకోసం పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయని భూమి పశువులు ఉన్న రైతులు మేలైన పశుగ్రాసం కొరకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో ప్రాంతీయ పశువైద్యశాల సిబ్బంది రాజు , ప్రశాంత్, చంద్రకళ రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

ముక్త్యాల బ్రాంచికి నీటి విడుదల

నవతెలంగాణ-మునగాల



నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటరీ నుండి ముక్త్యాల బ్రాంచి కెనాల్‌కు సోమవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగార్జున సాగర్ నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాల్వ చివరి భూములకు పూర్తిస్థాయిలో నీరందించే విధం గా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ లక్ష్మి నారాయణ, కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, వుప్పల జానికి రెడ్డి, ఎలకా నరేందర్ రెడ్డి, బూతుకూరి వెంకటరెడ్డి, వుప్పుల యుగంధర్ రెడ్డి, ఎన్నెస్పీ అధికారులు పాల్గొ న్నారు.

వందల కోట్లతో మండల అభివృద్ధి



- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

వందల కోట్లతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బక్కమంతుల గూడెంలో రూ.2.5 కోట్లతో నిర్మించే 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మఠంపల్లి మండలాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. విద్యుత్ ఉపకేంద్రం కోసం ప్రజలు, రైతులు దశబ్ద కాలంగా కోరుతున్నారని,ఆ కోరిక నెరవేరిందనిన్నారు. సుల్తానపూర్ తండా, చెన్నాయి పాలెం సబ్ స్టేషన్‌ల పనులు కూడా త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. 80 కోట్లతో 10 మీటర్ల వెడల్పుతో హుజుర్నగర్ నుండి మట్టపల్లి వరకు, 10 కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెర్వు వరకు, 17 కోట్లతో మట్టంపల్లి నుండి జానపహాడ్ రోడ్ మార్గంలో వర్ధపురం, రాఘవాపురం వద్ద రెండు బ్రిడ్జ్ లు,అలాగే 11.5 కోట్లతో చెన్నాయి పాలెం వద్ద బ్రిడ్జి నిర్మించటం జరుగుతుందని త్వరలో పనులు ప్రారంభం చేయటం జరుగుతుందని తెలిపారు.అమరవరం, పెద్దవీడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి మరమ్మతులు పూర్తి చేసి అందుబాటులోకి తేవటం జరిగిందని,మరింత ఆయకట్టును పెంచటానికి ఏమైనా లిఫ్ట్ ఇరిగేషన్‌లు అవసరం ఉంటే మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. రైతులకోసం 24 గంటల నాణ్యమైన విద్యుత్ ని అందిస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు వాడుకున్న వారికి జీరో బిల్లు వస్తుందని, మహాలక్ష్మి పథకం కింద మహిళలు ఉచితంగా ఆర్‌టిసి బస్సులలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని,500 రూపాయలకే గ్యాస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఆర్‌డిఓ శ్రీనివాస్, జెడ్పీ సిఈఓ వి.వి అప్పారావు, ఎస్ఈ సి హెచ్ పాల్ రాజ్, డిఈలు వెంకట కృష్ణయ్య, డాలి నాయుడు,ఈఈ కృష్ణ రెడ్డి, తహసీల్దార్ మంగ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు భూక్య మంజీ నాయక్, చింతారెడ్డి నాగిరెడ్డి, చావా కిరణ్మయి, వంటపులు శ్రీనివాస్, ఆదూరి కిషోర్ రెడ్డి, సింగారప సైదులు, బచ్చలకూరి బాబు, చింతారెడ్డి భాస్కర్ రెడ్డి,గంగ సాని ఎల్లారెడ్డి, కుక్కడపు మహేష్ పాల్గొన్నారు.

కోదాడరూరల్:

కోదాడ లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తా అని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ది కోదాడ లారీ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పలు సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని, పాతలారీలకు గ్రీన్ టాక్స్ తగ్గించడంతో పాటు ఏపీ, తెలంగాణకు చెందిన వేల లారీలు కేవలం ఈ రెండు రాష్ట్రాల మధ్య సరుకు రవాణా చేస్తుంటాయని వీటికి కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు జారీ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరి లారీ యజమానులకు డబ్బు ఆదాయం అవుతుందని తెలిపారు. అదేవిధంగా పెరిగిన ఇన్సూరెన్స్, డీజిల్ ధరలతో రవాణా రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లారీ యజమానుల కష్టాలు తనకు తెలుసు అని వీలైనంత తొందరలో ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్



నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు. కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ చైర్మన్ షణ్ముగప్ప, సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్అరవింద్ అప్పాజీ,ఏపీ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ నాయుడు, తెలంగాణ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామినేని. శ్రీనివాసరావు, తెలంగాణ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తూనం. కృష్ణ, మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల,డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఎం వి ఐ జిలాని, ఆవుల. రామారావు, కొల్లు.ప్రసాదరావు, ఎండి. రఫీ, ఎలమందల. నరసయ్య, నాగేశ్వరరావు, నరసరాజు, పెద్ది అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి..

మండల పరిధిలోని గణపవరం గ్రామ శివారులో మేళ్లచెరువు వెళ్లే ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన కృప ఫ్యూయల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గుండెపంగు రమేష్ ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, సీతారాం రెడ్డి, దేవాలయ చైర్మన్ లక్ష్మారెడ్డి, సుమన్ రెడ్డి, రేపూరి వెంకటాచారి పాల్గొన్నారు.



మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

- 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామ గ్రామాన కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం స్థానిక సుందరయ్య నగర్‌లో నిర్వహించిన సర్వేలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం క్రింద ఉచిత కరెంటు మాత్రమే అమలు చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పారే తప్ప ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలవుతున్నా.. ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2,500 ఇవ్వాలని కోరారు. వృద్ధులకు 4000, వికలాంగులకు ఐదు వేల రూపాయలు ఇవ్వాలన్నారు. గతంలో 3,800 బస్సులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1000 బస్సులకు తగ్గించిందన్నారు. మారుమూల గ్రామాలన్నింటికీ బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఆదుకోవాలని కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు సృజన, మహిళలు అరుణ, విజయ, రమణ, సునీత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం శాసనసభ్యులు మందుల సామేల్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద పలువురికి మంజూరైన ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై. నరేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మూల రవీందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య ,పేరాల వీరేష్ పత్తేపురం సుధాకర్ ,దాచేపల్లి వెంకన్న, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీజీపీఎస్సీ ఫలితాల్లో..
నవోదయ విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల ప్రకటించిన టీజీపీఎస్సీ ఫలితాలలో నవోదయ విద్యార్థి కోరనాసి గౌతమ్ పంచాయతీరాజ్ శాఖలో ఏఈఈగా ఉద్యోగం సాధించాడని ఆ పాఠశాల కరస్పాండెంట్ మారం లింగారెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని అందజేసి మాట్లాడారు. జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామానికి చెందిన కోరనాసి మల్లయ్య, విజయమ్మల కుమారుడు కోరనాసి గౌతమ్ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు నవోదయ పాఠశాలలో చదివాడని తెలిపారు. అతని కష్టానికి తగ్గట్టు ఉన్నత ఉద్యోగం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగం సాధించడంతో గౌతమ్ ను కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

ముగ్గురు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట

అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న కానిస్టేబుల్స్ ఎం.రాంబాబు, ఎం.బాలకృష్ణ, ఎల్.పూర్ణచందర్‌లపై విచారణ జరిపి ముగ్గురిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బంది ఎవరైనా విధుల నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే ఇకపై శాఖాపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

8న పంచాయతీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-మునగాల

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె, సఫాయి బంధుకు సహకరించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పం చాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్క ర్స్ యూనియన్ సీఐటీయూ ఆ ధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా "సఫాయి బంధు" నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూ నియన్ జిల్లా సహాయ కార్యదర్శి బండారు గురువమ్మ, జిల్లా ఉపా ధ్యక్షులు వాసిమేకల వెంకటేశ్వ ర్లు,జిపి వర్కర్స్ మండల అధ్యక్షుడు ఎల్ నాగార్జున్, కార్యదర్శి మామిడి వెంకన్న, ఎం రాజేష్, ఎస్ నాగరాజు, డి రవి, పాల్గొన్నారు.

అభ్యాసన సామర్థ్యాలు
పెంపొందేలా కృషి చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేసి అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి దేవర శెట్టి జనార్దన్ కోరారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నాలుగు మండలాల తెలుగు ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండల నోడల్ అధికారి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు కుంభం ప్రభాకర్ అధ్యక్షత వహించగా రిసోర్స్ పర్సన్లు గాకే రవీందర్ అవిలేను వ్యవహరించారు. తుంగతుర్తి నాగారం తిరుమలగిరి జాజిరెడ్డిగూడెం మండలాలకు చెందిన సోమవారం 30 మంది తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు జీవకోటి
మనుగడకు మూలాధారం

నవతెలంగాణ-నూతనకల్

మొక్కలు జీవకోటి మను గడకు మూలాధారమని ఎంపీడీవో సునీత అన్నారు సోమవారం మండల పరిధిలోని వెంకేపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు అనంతరం ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీరాములు పంచాయతీ కార్యదర్శి తాళ్లపల్లి వెంకన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు తోనుకునూరి సైదులుగౌడ్ సైరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్వాయి నాగరాజు పేర్ల గంగరాజు ఉపాధి హామీ సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడీలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత మహిళపై పోలీసుల థర్డ్‌డిగ్రీ దుర్మార్గం

- విచారణ పేరుతో వివస్త్రను చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలి
- సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట

బంగారం దొంగతనం చేసిందనే నెపంతో దళిత మహిళ సునీతపై షాద్నగర్ రాంరెడ్డి మరో నలుగురు పోలీసులు రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్కు పిలిపించి థర్డ్‌డిగ్రీ ప్రయోగించి నానారకాల చిత్రహింసలకు గురిచేసిన పోలీసులను తక్షణమే డిస్మిస్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిందనే నెపంతో రాత్రి 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్‌కు పట్టుకొచ్చి పురుష పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి కర్రలతో కొట్టి దుర్మార్గపు చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్‌రెడ్డితో పాటు నలుగురు పోలీసులు దొంగతనం పేరుతో ఒకే కుటుంబంలో భర్త, భార్య, కుమారుడు ముగ్గురిని వదలకుండా చితక బాధాడం అమానుషమని పేర్కొన్నారు. బాధిత దళిత మహిళను ఉదయం 9 గంటల నుండి కొట్టిన దెబ్బలు తట్టుకోలేక దాహం వేస్తే నీళ్ల తాగించి మరీ కొట్టారని బూటు కాళ్లతో తొక్కి బెల్ట్‌లతో కొట్టి నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడు జగదీష్‌ను చిత్రహింసలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డిఐ రామ్‌రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహనా ర్యాలీ



- ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీనీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు ఐదు నుండి తొమ్మిదవ తేదీ వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం కింద ప్రతిరోజు ప్రతి వార్డులో షెడ్యూల్డ్ ప్రకారంగా కార్యక్రమం చేపట్టవలసినదిగా కమిషనర్ రమాదేవి ఆదేశించారు. ఈ సందర్భంగా పద్మావతిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడు విషయంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చేపట్టవలసిన ముందస్తు చర్యల గురించి పలు కార్యక్రమాలను వార్డుల వారీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ఐదు రోజులు చేపట్టు కార్యక్రమములపై ప్రజలకు అవగాహన కలిగించు నిమిత్తం ర్యాలీని నిర్వహించడం జరిగినదని తెలియజేసినారు. ప్రజలు కూడా ఇట్టి కార్యక్రమంలో భాగస్వాములై తమ వంతు పాత్రను నిర్వహించవలసినదిగా కోరినారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులో ఉన్న లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వద్ద గల ప్రకృతి వనంలో వనమహోత్సవం కార్యక్రమం కింద చెట్లు నాటీ నాటిన ప్రతి చెట్టును బతికించు క్రమములో సంరక్షణ చర్యలు చేపట్టవలసినదిగా, మొక్కలకు నీరు పోయుట, పాదులు తీయుట వంటి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయవలసినదిగా, ఓపెన్ ప్లేస్ చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయవలసినదిగా కమీషనర్ కి ఆదేశాలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల,టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి , వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులు, పలువురు రాజకీయ నాయకులు, కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, పారిశుద్ధ్య జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది, అన్ని విభాగాల అధిపతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మూసీ నీటితో నిండిన టౌన్‌షిప్

- ఈగలు, దోమలకు నిలయంగా మారిన వైనం
- ప్రబలుతున్న అంటువ్యాధులు
- వెలగని వీధిలైట్లు.. అందని తాగునీరు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న 13వ వార్డు వెంకటేశ్వర టౌన్‌షిప్ సకల సమస్యలకు నిలయంగా మారిందనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే కురిసిన వర్షాలకు భారీగా మురుగునీరు చేరుకొని ఉన్నప్పటికీ మళ్లీ ఇటీవల మూసి కాలువ నీరు వదలడంతో వరద ప్రవాహం బాగా వచ్చి కాలనీ ఇండ్ల చుట్టూ చేరిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కాలనీ చుట్టూ కంపచెట్లు, ముళ్లపొదలు బాగా పెరగడంతో ఈగలు, దోమలకు నిలయంగా మారి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. కాలనీలో వీధి దీపాలు కూడా పూర్తిస్థాయిలో వెలగక పోవడంతో కాలనీ అంధకారమైంది. దీంతో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. జిల్లా కేంద్రంలో జాతీయ రహదారికి అతి దగ్గరలో ఉన్న టౌన్‌షిప్‌లో ఇలా పలు రకాల సమస్యలు తిష్ట వేసినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించి చొరవ తీసుకొని సమస్యల్ని పరిష్కరించక పోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు తాము జిల్లా కేంద్రంలోని ఉన్నామా ? లేక ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్నామా ? అనే సందేహాలను కాలనీవాసులు వ్యక్తపరుస్తున్నారు. వెంకటేశ్వర టౌన్షిప్‌కు ఇంతవరకు మున్సిపల్ నల్లా నీరు రావడం లేదు. మిషన్ భగీరథ నీటిని అంతటా అందజేస్తున్నామని ప్రకటించిన పాలకులు జిల్లా కేంద్రంలో ఉన్న ఒక కాలనీకి నేటికీ మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇక్కడ నిర్మించిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. జిల్లా కేంద్రంలో తాము భాగమైనప్పటికీ తమ కాలనీ పట్ల అధికారులు వివక్షత ప్రదర్శిస్తున్నారని, అభివృద్ధికి అందకుండా ఆమడ దూరంలో ఉండేలా చేస్తున్నారని, ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ బుట్ట దాఖలు అవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు కాస్త తమ కాలనీ గురించి ఆలోచించాలని, సమస్యలు అన్నింటినీ పరిష్కరించాలని శ్రీ వేంకటేశ్వర టౌన్షిప్ కాలనీవాసులు కోరుతున్నారు.

ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి



- ఆర్‌డీఓ వేణుమాధవ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలని సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ పద్మారావు, హేమమాలిని, శ్రీలతతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ప్రజాపాలనకి సంబందించిన గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకి సంబందించిన దరఖాస్తులను, 2వ విడత రైతు ఋణమాఫీ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబందిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే మండలాలో ప్రత్యేక అధికారులు నిరంతరం హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్,, హాస్పిటల్స్ పర్యవేక్షించాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 72 దరఖాస్తులు, డిఆర్‌డిఓ 16, డియంహెచ్ఓ 3, మొత్తం 155 దరఖాస్తులు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా ఆర్‌డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ్, కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ పద్మరావు, హేమమాలిని, శ్రీ లత వివిధ శాఖల అధికారులు, ఆర్జిదారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య అధికారి డాక్టర్ కోటాచలం



నవతెలంగాణ-నూతనకల్

వర్షాకాల సమయంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీజనల్ వ్యాధులపై అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుకోవాలని సూచించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా జీవించొచ్చని తెలిపారు. వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని తెలిపారు. వర్షా కాలంలో నీరు కలుషితం కావడంవలన, కలుషితమైన ఆహారం పదార్థాలు, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన, టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా సంభవించ వచ్చు అని తెలిపారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి తాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో చరణ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్ ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది జ్యోతి పుష్పలత నగేష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

విద్యార్థులు చదువుతోపాటూ క్రీడల్లోనూ రాణించాలని శాంతిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారులు ఐఆర్ఎస్ అధికారి చందా సుధాకర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన విద్యార్థులకు క్రీడా దుస్తులు ఆటవస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశలోనే క్రీడల్లో రాణిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహిస్తూ శాంతి ఫౌండేషన్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని విద్యార్థులు సద్వినియోగపరచుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలనేకం పాఠశాలల్లో నిర్వహిస్తామని ఫౌండేషన్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు యాదగిరి, మైసయ్య పాల్గొన్నారు.

డాక్టర్ సుప్రియకు జర్నలిస్టుల సత్కారం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చక్కటి విధులు నిర్వర్తించిన డాక్టర్ సుప్రియ బదిలీపై కుషాయిగూడకు వెళ్లగా ఆమెను సోమవారం జర్నలిస్టుల ఫోరం సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ఫోరం మండలఅధ్యక్షులు ఉప్పల రమేష్, గౌరవాధ్యక్షులు పెంట రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, కార్యదర్శి చిన్నం బాలరాజు, మండల ప్రెస్ ఫొటోగ్రాఫర్, ఉదయం ప్రతినిధి విలేఖరి బీరు శ్రీనివాసులు పాల్గొన్నారు.



యాదాద్రిని సందర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించుకున్నారు. దర్శించుకున్న వారిలో తెలంగాణ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బి అయోధ్య రెడ్డి దంపతులు ప్రముఖ రచయిత అందెశ్రీ, భూగర్భంగా శాఖ సెక్రెటరీ సురేంద్రమోహన్ ఉన్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా దేవస్థానం అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

హైదరాబాద్‌కు అతి చేరువలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. చౌటుప్పల్ పట్టణం వలిగొండ క్రాస్ రోడ్డు నుండి ఒకటిన్నర కిలోమీటర్ వరకు రూ.9.95 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. 10వ వార్డులో కేంద్ర ప్రభుత్వ అమృత్ నిధులు 21 కోట్ల రూపాయల నిధులతో మంచినీటి వ్యవస్థను మెరుగుపర్చడానికి ట్యాంకులు, పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బీసీకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 18.50 లక్షల లీటర్ల తాగునీటి నుండి 24 లక్షల లీటర్ల తాగునీరు పెంచేందుకు ట్యాంకులను నిర్మిస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో ప్రతి ఇంటికి పైప్‌లైన్ ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని అందించడమే లక్ష్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీ పేదవారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బొడిగె అరుణ, సుల్తాన్ రాజు, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశ్, కోరగోని లింగస్వామి, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, ఉప్పు భద్రయ్య, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేశ్‌గౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, ఎమ్‌డి.హన్నూబాయి, దేప రాజు, చింతల సాయిలు, పిల్లలమర్రి శ్రీనివాస్, బొంగు జంగయ్యగౌడ్, రావులస్వామి, అంతటి బాలరాజుగౌడ్, పోలోజు శ్రీనివాస్‌చారి, ఊదరి యాదయ్య పాల్గొన్నారు.



నూతన బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నేతన్న బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యం.డి.కామిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేతన్న బీమా పథకానికి అర్హులైన జిల్లాలోని చేనేత కార్మికులు, మరమగ్గాల కార్మికులు, ఇతర అనుబంధ కార్మికులు ఈనెల 9వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకంలో నమోదైన కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5లక్షల బీమా సహాయం అందుతుందన్నారు. 18 నుండి 59 సంవత్సరాల లోపు చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు జౌళిశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు గొలుసుల శ్రీనివాస్(45), కీసరి బాల నర్సు గౌడ్ (47) పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ,సెక్రెటరీ జనరల్ భాస్కర్‌గౌడ్, యువజన అధ్యక్షుడు



పల్లె సంతోష్‌గౌడ్, కోశాధికారి కటకం స్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటికృష్ణ, మాజీ సర్పంచులు గుర్రం సిద్ధిరాములు, రామిండ్ల నరేందర్, మాజీ ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు గౌడ్ సీనియర్ నాయకులు కటకం వెంకటేశం, నల్ల అశోక్ డీలర్ పోచయ్య బత్తిని బలరాం, కటకం చిన్న వెంకటేశం, పాలసంఘం మాజీ చైర్మెన్ బత్తిని పరమేష్ యువజన నాయకులు పిట్టల వెంకటేశం పాల్గొన్నారు.

చత్రపతి యువసేన అధ్యక్షునిగా సంతోష్

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలకేంద్రంలోని చత్రపతి యువసేన నూతన అధ్యక్షుడు ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. మండలకేంద్రానికి చెందిన ఆరే సంతోష్



ముదిరాజును అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా వినయ్ ముదిరాజ్, కోశాధికారి గుండోజీ భూపాల్, దాసరి కుమార్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి మహేష్‌గౌడ్, వంశీరెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి, జూపల్లి లింగం, సామ్రాట్, జూపల్లి బాలకృష్ణ, గోవర్ధన్‌చారి, గణేష్‌యాదవ్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కేరళ వరద బాధితుల సహాయార్థం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అల్లందేవి చెరువు, పుట్టపాక గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి మాట్లాడారు. ప్రకృతి బీభత్సానికి గురైన కేరళ రాష్ట్రప్రజలకు భారతదేశం స్పందించి అనేక విధాలుగా సహకారం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జనుగల నర్సింహ, ఉప్పలపల్లి బాలకృష్ణ, గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి భిక్షపతి, డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ అధ్యక్షులు గుండు లింగస్వామి,రైతుసంఘం బాధ్యులు జనగల యాదయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పుట్టపాక గ్రామంలో ఆ పార్టీ నాయకులు రెండు బృందాలుగా ఏర్పడి వరద బాధితులకు తమ వంతు సాయం అంటూ రూ.17790 విరాళాల సేకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టరాములు,నాయకులు వరద కేసిరెడ్డి,యాదా యాదవరెడ్డి, వంటల యాదయ్య, కొంగరి మారయ్య,గాజుల అంజయ్య,నడికుడి నర్సింహ పాల్గొన్నారు.

వలిగొండ: కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో విరాళాల సేకరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలంరెడ్డి మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి,కవిడేసురేష్,పట్టణ కార్యదర్శి గర్దాసునర్సింహ; సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి,నాయకులు నారి రామస్వామి,అల్లూరి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట: సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేరళ రాష్ట్ర వరద బాధితుల సహాయార్థం విరాళాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, నాయకులు ఆముద ఆంజనేయులు, అప్పం సురేందర్, పుట్టల ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురంలో..



రామన్నపేటలో...

జాడలేని వాన



- ఎండుతున్న పొలాలు
- కాపాడుకునేందుకు అన్నదాతల ప్రయత్నాలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఖరీఫ్ మొదలై రెండు నెలలు గడిచిపోతున్నా వరుణుడి జాడ కానరాలేదు. ఈఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన మాటలు రైతులను నిరాశకు గురిచేసింది. మండలంలో ఆడపా దడపా కురిసిన వానలకు సాగు చేసిన పొలాలు నీరు లేక నెర్రలు బారుతున్నాయి. రోహిణి కార్తీ మొదలుకుని నేటికీ సరైన వర్షాలు కురవలేదు. వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటల్లో, భూగర్భజలాలు అడుగంటి పోయాయి. 176.4 మి, మీ, జులైలో 141.6 మి, మీ మాత్రమే వర్షం కురిసింది. కాగా ఆగస్టు ప్రారంభమైన ఇప్పటికీ వర్షం పడలేదు. బొమ్మలరామారం మండలంలో అర సెంటీమీటర్ వర్షం కూడా కురవలేదంటే కరువుఛాయలు ఈ మేరకు ఉన్నాయో అర్థమవుతున్నది.

క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ ఆదేశాల ప్రకారం నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశాల కొరకు మండలస్థాయిలో,జిల్లా స్థాయిలో ఎంపికైన అభ్యర్థులు జూలై 12 మరియు 14 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనుంజయులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని క్రీడల శాఖ కార్యాలయంలో ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు నిర్వహించిన పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎస్.దీక్షిత, జి.మణికుమార్, ఎం.భాను ప్రసాద్, ఓ యశ్వంత్ ఎంపికయ్యారని, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కార్యాలయ సిబ్బంది, యువ కళాకారుడు గణేష్ పాల్గొన్నారు.



'తల్లిపాలతో బిడ్డకు ఎంతో మేలు'

నవతెలంగాణ-బొమ్మలరామారం

తల్లి పాలతోనే బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని పుట్టిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అంగన్వాడీ సూపర్వైజర్ అన్వరున్నిస బేగం అన్నారు. సోమవారం తల్లి పాల వారోత్స వాలలో భాగంగా మండలంలోని మర్యాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రాసన చేయించి,తల్లి పాల వారోత్సవాల గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వ హించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామానుజన్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశ్రీత,అంగన్వాడీ టీచర్ సంగి ఉమారాణి,రాజమణి, ఏఎన్ఎం హరిత, ఆశావర్కర్ సునీత,గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



బీజేపీ ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-రామన్నపేట



బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పిలుపు మేరకు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ లాల్ బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రాపోలు రమేశ్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరునెలలు పూర్తయిన నేటి వరకు దళితులకు చేసింది శూన్యమన్నారు. అధికారంలోకి రాగానే దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్స్ మంజూరు చేస్తానని ప్రకటించి నేటి వరకు ఎలాంటి లోన్స్ మంజూరు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య,బీజేపీ జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, అసెంబ్లీ జైంట్ కన్వీనర్ మాడూరి ప్రభాకర్ రావు, మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దావనూరి వెంకటేశం, సీనియర్ నాయకులు కట్ట యాదయ్య, రచ్చ ఆనంద్, రాపోలు గణేశ్, నాయకులు భువనగిరి వెంకటేశం, ఉండాల నరేష్, ప్రభాకర్ ఆచారి, బట్టే రమేశ్, శ్రీను, చిన్నపాక స్వామి, గురుకు సైదులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

బాలింత తల్లులు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని పిల్లలందరికీ తప్పనిసరిగా పాలు పట్టించాలని ఐసీడీఎస్ సీడీపీఓ వి.వెంకటరమణ సూచించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ప్రసూతి వార్డును సందర్శించారు. అప్పుడే పుట్టిన పిల్లల తల్లులతో మాట్లాడుతూ పిల్లలకు పాలు పట్టించారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సమీరా మీర్జా, ఐసీడీస్ సూపర్‌వైజర్స్ హేమలత, బాలమణి, హెల్త్ ఏఎన్ఎం మంజుల, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ అశోక్, అంగన్వాడీ టీచర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.



టూ వీలర్ బైక్ మెకానిక్ అధ్యక్షునిగా నాగరాజుగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్




చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం చౌటుప్పల్ టూ విలర్ బైక్ మెకానిక్ యూనియన్ సమావేశం మాజీ అధ్యక్షులు బోయ యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. అధ్యక్షునిగా ఉడుగు నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షునిగా ఎమ్‌డి.ఆలం, రెడపాక నరేశ్, ప్రధానకార్యదర్శిగా పాక రాములు, సహాయకార్యదర్శిగా మార్గం రామకృష్ణ, కోశాధికారిగా పాలెం మహేశ్, గాజుల శ్రీశైలం, ప్రచార కార్యదర్శిగా తొర్పునూరి సాయిగౌడ్, ప్రవీణ్, గౌరవ అధ్యక్షునిగా వీరమల్ల అంజయ్య, సుర్కంటి జానారెడ్డి, మరికొంతమంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఈతమొక్కల పెంపకానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈత మొక్కల పెంపకానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్పు ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఆలేరు ఎక్సైజ్ పరిధిలో సోమవారం వన మహోత్సవంలో భాగంగా యాదగిరిపల్లి, చాడ గ్రామాలలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక ఆధ్వర్యంలో 14 వందల ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డీటీఎఫ్ సీఐ రాధాకిషన్, ఎస్సైలు నిరోష, విజయసారథి ఆలేరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

మోత్కూరు : కాకతీయులచే నిర్మింపబడి,శతాబ్దాల చరిత్ర కలిగిన పడమర ముఖ ద్వారం గల ఏకైక శివాలయం మోత్కూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి, ఆలయంలో ప్రతి సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. శ్రావణ మాసం తొలి సోమవారంసందర్భంగా మున్సిపల్ కమిషనర్ చెన్నిళ్ల శ్రీకాంత్ కుమారుడు అభిరామ్, కూతురు వెన్నెల పేర అన్నదానం నిర్వహించారు. ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బుర్ర యాదయ్య,ఉయ్యాల అంజయ్య,బయ్యాని రాజు,కోమటి జనార్ధన్,పట్టూరి అంజయ్య,మర్రి ఆనందం,బుర్ర సంతు,మున్సిపల్ సిబ్బంది శ్రావణ్, నరసింహా చారి,మోహన్ రావు,శ్రీకాంత్,మత్స్య గిరి, భక్తులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

ప్రజల క్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం నుండి ఈ నెల 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ శాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, కలెక్టరు హనుమంత్ కే.జెండగేతో కలిసి పట్టణంలోని 33 వవార్డు కిసాన్ నగర్‌లో ప్రారంభించారు. వార్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమం రాష్ట్రం మొత్తం మీద అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు పాలుపంచుకుంటున్నారని తెలిపారు. మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎవరో వచ్చి చేయాలని అనుకోకుండా స్వచ్ఛందంగా మనమే చేసుకుంటే ఇలాంటి కార్యక్రమాలు సఫలీకృతమవుతాయన్నారు. పరిశుభ్రత పచ్చదనంతో మన పరిసరాలు సుందరంగా అవుతాయన్నారు. భువనగిరి కోటకు 118 కోట్లతో రోప్ వే కోసం శాంక్షన్ కావడం జరిగిందని,రూ. 68 కోట్లు విడుదల అయ్యాయని, దీనితో మంచి పార్కు, కెఫెటేరియా, లైబ్రరీ తదితర వసతులు కల్పించుకోవడం జరుగుతుందన్నారు. భువనగిరిలో ముటిరెడ్డిగూడెం వెళ్లే దారిలోరూ. 40 కోట్లతో స్టేడియం పనులు త్వరలో ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. అమృత్ పథకం క్రింద ప్రగతినగర్, సింగన్నగూడెం, రాయగిరి వద్ద వాటర్ సప్లయ్ పనులకు ఈరోజు శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలిపారు. మల్లన్న సాగర్ నుండి 16 కిలో మీటర్ల పైప్‌లైన్ మంచి నీటి కోసం రూ.210 కోట్లు శాంక్షన్ అయ్యాయని, త్వరలో తాగునీరు సమస్య తీరుతుందని, త్వరలో సీఎంను కలిపి భువనగిరి అభివృద్ధి కోసం రూ.100 కోట్లు కేటాయించాలని కోరుతామన్నారు. రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ సెక్రెటరీ సురేంద్రమోహన్ మాట్లాడుతూ గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్రజల మేలుకోసం రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం ... పచ్చదనం కార్యక్రమాలను ఈరోజు నుండి 9వ తేదీ వరకు చేపట్టిందన్నారు. కలెక్టరు హనుమంతు కె.జెండగే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక మంచి కార్యక్రమం స్వచ్ఛదనం.. పచ్చదనం ఈరోజు జిల్లాలో ప్రారంభించుకున్నామన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాల అవగాహనపై ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు.. 6 తేదీన త్రాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం, 7 తేదీన మురికి కాలువలు, నీటి నిలువ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, 8 తేదీన సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణకు చర్యలు, 9 న డ్రైడే సందర్భంగా ప్రభుత్వం సంస్థలలో పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు .ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులతో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ కె.గంగాధర్,మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,ఆర్డీఓ అమరేందర్, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఎం.డి.కిజాన్, కౌన్సిలర్ అవంతిక క్రాంతి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా వైద్యఆరోగ్య అధికారి మనోహర్ పాల్గొన్నారు.



భువనగిరిలో..



ఆలేరులో...

భూదాన్‌పోచంపల్లి: పట్టణంలోని గాంధీ విగ్రహం అంబేద్కర్ చౌరస్తా వరకు భువనగిరి చౌరస్తా పట్టణ ప్రజలు ఆర్పీలు మహిళలు సంఘ సభ్యులు పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు దుకాణ యజమానులకు పట్టణ ప్రజలకు ప్లాస్టిక్ నిషేధం అవగాహన నిర్వహించారు మానవహారం చేసి పట్టణ ప్రజలకు క్లాత్ బ్యాగులు పంపిణీ చేశారు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో పారిశుధ్యం నిర్వహించి అంగన్వాడీ కేంద్రం వద్ద వన మహోత్సవాలు నిర్వహించి మొక్కలు నాటడం చేశారు 11 12 13 వార్డులలో సంబంధిత వార్డు కౌన్సిలర్లు వార్డు అధికారులు పారిశుద్ధ్యం తడి పొడి చెత్త పై అవగాహన కల్పించడం జరిగింది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే లాస్ట్ నిషేధం పరిసరాల పారిశుభ్రత వ్యాధులపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి మాట్లాడుతూ.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని ప్రతి మండలంలో గ్రామాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ భాస్కర్, లింగస్వామి, కౌన్సిలర్ కుడికాల అఖిల దేవరాయ్‌కుమార్,కో ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహ, మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి, మున్సిపల్ మేనేజర్ నిర్మల, అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగస్వామ్యం కావాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. పట్టణంలోని గుండ్లపల్లి యాదగిరి పల్లిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఎ.ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు స్నేహితులకు ఉపాధ్యాయులకు చాక్లెట్లు ఏ విధంగా అయితే పంచుతారో అదే విధంగా ప్రతి పుట్టినరోజు ఒక మొక్క నాటాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేధర్ గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి , వైస్ చైర్మేన్ మేడబోయిన కాటంరాజు కౌన్సిలర్లు ముక్కర్ల మల్లేష్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ , సీస విజయలక్ష్మి , సీస విజయ లక్ష్మి కృష్ణ, బూడిద సురేందర్ ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల పెరబోయిన పెంటయ్య నాయకులు జనగామ ఉపేందర్‌రెడ్డి గుండ్లపల్లి భరత్, బందారపు భిక్షపతి,వంగపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: పరిసరాల పరిశుభ్రత తోనే, మెరుగైన ఆరోగ్యంతో ప్రజలు జీవించగలుగుతారని, ఆలేరు మండల అభివృద్ధి అధికారి, మండలంలోని కొలనుపాక ప్రత్యేక అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్ తెలిపారు. మండలంలోని గుండ్లగూడెం, పటేల్‌గూడెం, శ్రీనివాస పురం, టంగుటూరు, శారాజీపేట, తూర్పుగూడెం, గొలనుకొండ , రాఘవాపురం, మంతపురి,శర్బనాపురంతో పాటు పలు గ్రామాలలో పచ్చదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. కొలనుపాక గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,ప్రధానోపాధ్యాయులు,వీఓ, వీబీకే, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు ఆపల్గొన్నారు.



యాదగిరిగుట్టలో..

అదేవిధంగా కొల్లూరు గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ గ్రామ ప్రత్యేక అధికారి, స్పెషల్.ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రెటరీ సాయిలు, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, కారోబార్ గ్యాధపాక రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ సీత,మహేష్, అంగన్వాడి టీచర్ జనగాం సుధా రెడ్డి, కోటగిరి భాగ్యలక్ష్మి, బి కే గ్రామ మహిళ. సంఘాల అకౌంటెంట్స్. కొంతం రజిత, మిట్టపల్లి పావని,ఆశా వర్కర్ గాదేపాక కలమ్మ, పారిశుధ్య కార్మికులు పట్టేగూడెం యాదగిరి, గ్యాధపాక. కవిత, సుగుణ ,అండాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతనం పచ్చదనం మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా కంది గడ్డ తండా గ్రామపంచాయతీ నందు గ్రామ సభ నిర్వహించి స్వచ్ఛ ధనం పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గ్రామంలో ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రైమరీ స్కూల్ వద్ద శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి కె.సుప్రియ, పంచాయతీ కార్యదర్శి కె.సర్వన్ నాయక్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

వెలిమినేడు హైస్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల



హెటిరో సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫానల్ తో డిజిటల్ క్లాస్ రూమ్ ను, కంప్యూటర్ ల్యాబ్ ను సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఇందులో భాగంగా విద్యార్థినులకు రుతుచక్రం వ్యక్తిగత పరిశుభ్రత పై డాక్టర్ జయంతి అవగాహన కల్పించారు. దీనికి సంబంధించిన మెటీరియల్ ను విద్యార్థినులకు అందించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ హెడ్ సుధాకర్, జిఎం హెచ్ఆర్ ఉపేందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యానాల నర్సిరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనుండాలి

ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న

నవతెలంగాణ-తుంగతుర్తి

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరు వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ, మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు వర్షాకాలంలో నీరునిల్వ ఉండడం వలన దోమలు పెరిగి అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అన్నారు. అదేవిధంగా నీరు కలుషితం కావడం వలన కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలను తినడం వలన నీళ్ల విరేచనాలు,టైఫాయిడ్, కలరా సంభవించే ఆస్కారం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ సీజన్ లో వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని,నీళ్ల కాచి వడబోసి త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు సంధ్యారాణి,ఉమ హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్య యాదగిరి,చారి ఏఎస్ఎంలు భారతీశైలజ ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటండి

- కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్




పచ్చదనం వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలని, రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛదనం- పచ్చదనం" 5 రోజుల కార్యక్రమాలలో పరిసరాలలో ఉండే పిచ్చి మొక్కలను తొలగించడం, పరిసరాలన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వీధి కుక్కల బెడదను తగ్గించేందుకు జిల్లాలో త్వరలోనే స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఒక మోడల్ పాఠశాల గా తీర్చిదిద్దేందుకు పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామస్తులందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, ఎన్నారై తో సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధికి సహకారం కోరాలని సూచించారు.స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామాలు పట్టణాల్లో పరిశుభ్రతతో పాటు పచ్చదనం పచ్చదనాన్ని పెంపొందించాలి కు ప్రభుత్వం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఇంట్లో కూరగాయలు పండ్ల మొక్కలు పెంచాలన్నారు. నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు దత్తత తీసుకున్నట్టుగానే నకిరేకల్ మున్సిపాలిటీని సైతం మంచిగా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ బాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కోటేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, తహసిల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ నాగయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపుల్లేకుండా చేయండి సారూ..

- తాగి మా మొగోళ్ళు ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు
- ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న మహిళలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



బెల్ట్‌షాపులపై మరోసారి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీరియస్ అయ్యారు. మహిళల ముందే పోలీసు ఉన్నతాధికారులను పిలిచి బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఎక్కడ బెల్ట్‌షాపుల్లో మద్యం అమ్మినా వెంటనే పోలీసులకు తెలియజేయాలంటూ పోలీసు అధికారుల ఫోన్‌నెంబర్లను మహిళలకు ఇప్పించారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమానికి హాజరైన సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ముందు బెల్ట్‌షాపులను రద్దు చేయాలని కోరుతూ తమ గోడును విన్నవించుకున్నారు.తాను ఎన్నికైన మరుసటి రోజు నుండే నియోజకవర్గంలో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని కఠినంగా ప్రయత్నిస్తున్నానని ఎక్కడైనా బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్ముతున్నారని మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు ఫోన్ చేయండన్నారు. కింది స్థాయి నుండి పైస్థాయి వరకు ఉన్న పోలీస్ అధికారుల నెంబర్లు మహిళలకు ఇచ్చారు.ఎట్టి పరిస్థితుల్లో బెల్ట్‌షాపుల ద్వారా మద్య అమ్మకాలు చేపట్టొద్దన్నారు.ఈ విషయంలో ఎవరు చెప్పినా ఊరుకోవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు చేస్తుంటే ధైర్యంగా పోలీసులకు ఫోన్ చేసి చెప్పాలని మహిళలకు సూచించారు.మీకు నేను అండగా ఉంటానని మహిళలకు భరోసా ఇచ్చారు.

తరగతిగదులు కట్టిస్తా...మంచిగా చదవండి

మీకు ఇబ్బంది లేకుండా తరగతి గదులు కట్టించే బాధ్యత నాది మీరు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదులు బాగాలేవని ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.నేను తరగతి గదులు కట్టిస్తాను.. మీరు మంచిగా చదువుకొని జీవితంలో పైకి రావాలని సూచించారు.10 జీపీఏకు 10 జీపీఏ సాధిస్తామని విద్యార్థులు ముక్తకంఠంతో ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి అధికారి జైపాల్‌రెడ్డి,తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యలపై ఉద్యమిస్తాం

నవతెలంగాణ-రామన్నపేట



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కల్లుగీత కార్మిక ఉద్యమాలలో పనిచేస్తూ అమరులైన బొమ్మగాని ధర్మ భిక్షం, బైరు మల్లయ్య, తొట్ల మల్సూరు, సూదగాని ఎట్టయ్య లాంటి ఎందరో అమరవీరులు కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిస్తూ వారు చూపిన మార్గంలో జిల్లాలో కల్లుగీత కార్మిక సంఘం కల్లుగీత కార్మికుల సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య అన్నారు. మండలంలోని ఉత్తటూర్ గ్రామంలో అమరుల యాది సభ పబ్బు శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 5 లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తిపై ఆధారపడి ఉన్నాయని,కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు కూడా సంపూర్ణ ప్రయత్నం చేస్తలేవన్నారు.కేవలం వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వి మర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పులి భిక్షం, కోశాధికారి మునికుంట్ల లెనిన్, గడ్డమీద సత్తయ్య, పబ్బు యాదయ్య, చెరుకు శ్రీనివాస్, మునుకుంట్ల స్వామి, కర్నాటి సోమయ్య, కర్నాటి మధు, ఉయ్యాల సైదులు, చెరుకు సైదులు, చెరుకు కిరణ్ ,చేరుకు ప్రవీణ్, గడ్డమీద రాంబాబు, గడ్డమీది రమేష్, మునుకుంట్ల శివ, వెల్లంకి రాము, పబ్బు శ్రీకాంత్, పోతగొని స్వామి, ఉయ్యాల యాదమ్మ పబ్బు వనజ, మునుకుంట్ల అండాలు, చెరుకు యాదమ్మ, వెల్లంకి ధనమ్మ, ఉయ్యాల యాదమ్మ, గడ్డమీద మారమ్మ, పప్పు పద్మ, మునుకుంట్ల యాదమ్మ పోతగాని పున్నమ్మ, కర్నాటి అనూష, కర్నాటి లక్ష్మి, ఉయ్యాల శిరీష, చెరుకు చైతన్య, చెరుకు వసంత తదితరులు పాల్గొన్నారు.

గంధమల్ల చెరువును సందర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లిమండలం గంధమల్ల గ్రామంలో గంధమల్ల చెరువును ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. గంధమల్ల గ్రామం ముంపు లేకుండా రిజర్వాయర్ నిర్మిస్తామన్నారు.ఉన్న చెరువునే డెవలప్ చేసి 1.4 టీఎంసీల కెపాసిటీతో గందమల్ల రిజర్వాయర్ ఏర్పాటుచేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి వచ్చేలా రిజర్వాయర్ నిర్మిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గందమల్ల రిజర్వాయర్ ను విస్మరించిందన్నారు.అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 9 టీఎంసీలు, 4 టీఎంసీల కెపాసిటీతో రిజర్వాయర్ నిర్మిస్తామని కాలయాపన చేసిందే తప్ప తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదన్నారు. తపాసుపల్లి,నవాబ్‌పేట రిజర్వాయర్ల ద్వారా నీటిని ఆలేరుకు తరలించి రైతుల కష్టాలను తొలగిస్తామన్నారు.మిషన్ భగీరథ ద్వారా ఆలేరులో ఇంటింటికీ గోదావరి జలాలు అందించి తాగునీటి కష్టాలను తీర్చుతామన్నారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 522 కోట్ల రూపాయల వ్యయం కానున్నట్లు తెలిపారు.గంధమల్ల రిజర్వాయర్ 50వేల ఎకరాల ఆయకట్టు వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ నుంచి పడి ఒకరు మృతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మోటార్‌సైకిల్ నుంచి కింద పడి ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలో చిమిరాల గ్రామసమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై జగన్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని చిమిరాల గ్రామానికి చెందిన మల్లెపల్లి శ్రీకాంత్‌రెడ్డి (30) ఆదివారం రాత్రి సమయంలో మోటార్‌సైకిల్‌పై ఇంటికి చిమిరాల గ్రామ సమీపంలో మూలమల్ప వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతల పడిపోయాడు.దీంతో తలకు భుజానికి తీవ్ర గాయాలు అయ్యాయి. శ్రీకాంత్ రెడ్డి మోటార్ సైకిల్ నుంచి పడి మృతి చెందినట్లు సోమవారం తెల్లవారుజామున వ్యవసాయ భావాలకు వెళ్లే రైతులు గుర్తించారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో మృతుని తండ్రి మల్లేపల్లి రాంరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛధనం- పచ్చదనంతో పేటను పరిశుభ్రం చేయాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పేరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట



నేటి నుంచి 9వ తేదీ వరకు జరిగే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంతో సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రం చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె ప్రారంభించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్ తాహేర్ పాషా, డీ.ఇ సత్యారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎస్.ఎస్.ఆర్ ప్రసాద్, టీఎంసీ శ్వేత, హెల్త్ అసిస్టెంట్ సురేష్, బూర సతీష్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది, జవాన్లు మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చివ్వెంల: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమలో ప్రజలు భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లయ్య, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమమును మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి చేయవలసిన పనులను గుర్తించారు. అనంతరం7, 8, 9వ వార్డుల్లో పర్యావరణ అంశాలపై పట్టణ వివరించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, వైస్ చైర్ పర్సన్ కేసిడి సరళ,కౌన్సిలర్లు బత్తుల శీను, చిరబోయిన హనుమంతు ,ఎల్సోజు నరేష్, కన్నెబోయిన రేణుక,సంకేపల్లి జ్యోతి,గిలకత్తుల ప్రియలత ,జూనియర్ అసిస్టెంట్ అజీముద్దిన్ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అఖిల,సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ ,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు శానిటరీ సిబ్బంది మెప్మా ఆర్పీలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో కాలువల పూడికతీత పనులు

- డి 40 కాలువలో పూడికతీత పనులు ప్రారంభం
- పరిశీలించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

నవతెలంగాణ నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ మండలంలోని కాలువలో పూడికతీత పనులకు మోక్షం లభించింది. రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన సొంత ఖర్చులతో ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలువలో పేరుకుపోయిన పూడిక, చెట్లను తొలగించే కార్యక్రమాలను చేపట్టారు. సోమవారం పానగల్ ఉదయ సముద్రం నుంచి డి-40, సబ్ కాలువ ఎల్-1 కాలువ పూడికతీత పనులను ప్రారంభించారు. చిన్నసూరారం,పెద్ద సూరారం గ్రామాలలో జెసిబితో డి-40 కాలువలో చేపట్టిన పనులను నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ నియోజకవర్గాన్ని శస్యశ్యామల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు సుంకు ధనలక్ష్మి, పెద్ద సూరారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు కెవిఆర్ సతీష్, కాంగ్రెస్ నాయకులు యరమద మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నరేష్ పటేల్, పురుషోత్తం ప్రవీణ్ భిక్షం, లింగయ్య, కిన్నెర అంజి, సోమిరెడ్డి, బిక్షమయ్య, నాగయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మునగాల



ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సోమవారం ప్రజ్ఞ హైస్కూల్లో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై పోలీసు కళా బృందాలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని చెప్పారు. బ్యాంక్ ఖాతాఎటిఎం కార్డ్ వివరాలు,ఓపిటి వివరాలు ఇతరులకు తెలపరాదన్నారు.మెసేజ్‌లలో వచ్చే బ్లూలింక్‌లను క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ హైస్కూల్ కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి కానిస్టేబుల్ శివ, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగర్జున పాల్గొన్నారు.

అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



సీనియర్ జర్నలిస్టు బోయిళ్ళ చంద్రశేఖర్(48) అనా రోగ్యంతో సోమవారం మృతి చెందాడు. నమస్తే తెలంగాణ దినపత్రికకు ఆత్మకూరు మండలం జర్నలిస్టుగా గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరా బాదులో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ.. ఆదివారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందాడు. చంద్రశేఖర్ స్వగ్రామమైన నూతనకల్లులో అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. చంద్రశేఖర్ మృతి పట్ల నిమ్మికల్ దండు మైసమ్మ ఆలయ ఈవో కుశలయ్య, ఆత్మకూరు ఎస్సై సైదులు, నూతనకల్ ఎస్ఐ మహేందర్ నాథ్, కాంగ్రెస్ నూతనకల్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి వళ్ళమల్ల జయాకర్,న్యూ డెమొక్రసీ నాయకులు గంట నాగయ్య ,కునుకుంట్ల సైదులు, భరత్, మధు, కార్తీక్, ల తోపాటు జర్నలిస్టు సంఘాల నాయకులు జర్నలిస్టులు చంద్రశేఖర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . జర్నలిస్ట్ నాయకులు చంద్రశేఖర్ అంత్యక్రియలు పాల్గొని వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు

'మలిదశ ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఉద్యమ కారులు కోరారు. సోమవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యమ నాయకులకు ఇప్పటివరకు ఏ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాలు వీలైనంత తొందరలో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు చల్ల మల్ల నరసింహ,మీర్ అక్బర్, వాసు, కందుల రమేష్, అంజయ్య దొండ శీను, కటోజ్ గోపి, గోవర్ధన్, రవీందర్, శంకర్, సంజయ్, సికిందర్, బాబా, లింగయ్య, రమేష్, రాచకొండ దేవయ్య పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా సాయి కుమార్ నామినేషన్

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలం లోని పోతునూరు గ్రామానికి చెందిన రేపాకుల సాయికుమార్ పోటీలోఉండి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దవూరమండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు తనకు మద్దతుగా ఉంటారని ఆశిస్తున్నాని తెలిపారు.అందరూ మీవంతుగా మండలం లోని యూత్ కాంగ్రెస్ సభ్యులు నాకు అత్యధికముగా ఓట్లు వేసినన్ను గెలిపించగలరని మనవి చేసుకున్నారు.

బీసీ హాస్టల్‌కు సొంతభవనం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

బీసీ హాస్టల్ కు సొంత భవనం లేక అద్దె భవనంలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు .సోమవారం తిరుమలగిరి మండలంలో బీసీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులతో కలిసి స్థానిక ఎంపిడిఓకి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుమలగిరికి బీసీ హాస్టల్ వచ్చి సుమారు 50 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు సొంత భవనం లేక అద్దె భవనంలో విద్యార్థులుఅవస్థలు పడుతున్నారన్నారు.సుమారుగా ఒక 80 మంది విద్యార్థులు చాలీచాలని గదులలో ఉంటూ ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్న బిసి విద్యార్థులకు మాత్రం న్యాయం జరగడం లేదు అధికారులు త్వరగా స్పందించి బీసీ బాయ్స్ హాస్టల్ కి సొంత భవనం నిర్మించాలని అన్నారు. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి బాయ్స్ హాస్టల్ విద్యార్థులు,శివ, బ్రహ్మం, గోపి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం చిన్నకాపర్తి పదవ తరగతి 2003-2004 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి బెల్లంకొండ లింగస్వామి గౌడ్ ప్రధానోపాధ్యాయులు సైదా నాయక్ అడిగిన వెంటనే మా స్నేహితుడి దృష్టికి తీసుకెళ్లగా హైస్కూల్ విద్యార్థులకు ఎస్ఎంఎంఎస్ స్టడీ మెరుగుపడడం కొరకు 8,000 రూపాయలతో పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో బోయపల్లి వెంకన్న గౌడ్, రుద్రారపు లక్ష్మణ్, నందిపాటి మహేష్, వలిగొండ సురేష్, హెచ్చు స్వామి, రుద్రారపు వెంకన్న, బాగం బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ ప్రాతిపధికన రుణమాఫీ

- రైతులతో ముఖాముఖిలో వ్యవసాయ అధికారి శ్రీధర్‌తో

నవతెలంగాణ-చిలుకూరు



కుటుంబ ప్రాతిపధికన రుణమాఫీ నియంత్రించబడుతుందని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. పలు సమస్యలపై రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో పలు విషయాలను వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతుల రుణమాఫీ విషయంలో నేటి వరకు లక్ష లోపు లక్షన్నర లోపు రుణమాఫీ కాక రైతులు ప్రతిరోజు వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రుణమాఫీ అమలు విషయంపై, పలు సమస్యలపై శ్రీధర్ వివరణలు ఇచ్చారు.

లక్ష లేదా లక్షన్నరలోపు నాకు రుణము ఉన్నది కానీ నాకు ఇంకా రుణమాఫీ కాలేదు ఎందుకు ?

రుణమాఫీ కుటుంబ ప్రతిపాదికన నియంత్రించబడినది కుటుంబానికి మొత్తం ప్రస్తుతం లక్షన్న లోపే ఉంటే మాఫీ అవుతుంది

మా కుటుంబం అందరి పేరు మీద లక్షనరలోపే ఉన్నది అయినా మాఫీ కాలేదు ?

మీకు రేషన్ కార్డు లేకుండా ఉండవచ్చు, రేషన్ కార్డు లేని వారి వద్దకు త్వరలో అధికారులు వచ్చి గ్రామపంచాయతీలో గ్రామ కమిటీ ద్వారా కుటుంబ నిర్ధారణ చేశాక రుణమాఫీ అవుతుంది. ఈ ప్రాసెస్ మొత్తానికి కొంత సమయం పడుతుంది. మీ గ్రామానికి వచ్చే ముందు ప్రతి ఒక్కరికి ఇన్ఫర్మేషన్ ఇస్తాము. గ్రామ కమిటీలో ఎంక్వయిరీ చేసి ఇస్తాము.

రేషన్ కార్డు ఉంది మా కుటుంబంలో అందరి పేరు మీద లక్షలలోపే ఉంది. అయినా మాకు రుణమాఫీ కాలేదు ?

ఆధార్ అనుసంధానం సమస్య వల్ల కాకపోవచ్చు. మీ ఆధార్ మీ లోన్ అకౌంట్ స్టేట్ మెంట్ పట్టాదార్ పాస్ బుక్కు జిరాక్సులతో వెంటనే సంప్రదించండి.

అనుమానితుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- ఏసీపీ రమేశ్‌కుమార్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అనుమానితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసిపి రమేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడారు . దొంగతనాల నివారణకు రాత్రి వేళలో ఎస్సైలతో పాటు పోలీసు సిబ్బంది గస్తీగా తిరుగు తున్నారన్నారు. బస్‌స్టేషన్లు , రైల్వే స్టేషన్ ప్రధాన కూడళ్లలో పోలీసు గస్తీని అప్రమత్తం చేశామన్నారు. అపరిచితులు సంచ రించినట్లయితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు యువత ఈవిటీజింగ్కు పాల్పడవద్దని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ళ ముందు వాహనాలను అజాగ్రత్తగా ఉంచవద్దన్నారు. ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు విలువైన వస్తువులు భద్రపరుచుకోవాలన్నారు. పోలీసులకు తగిన సమాచారం అందించాలన్నారు. గంజాయి, గుట్కా నిషేధిత పాన్ మసాలాల మాదకద్రవ్యాల నిర్మూలనకు పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గం వివిధ జిల్లాల బార్డర్ అనుకోని ఉందని కొత్త వ్యక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై వెంకట శ్రీను, గుండాల ఎస్సై జి. సైదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కకు జీవం పోస్తే అది మనకు జీవితాన్నిస్తుంది

- ఎమ్మెల్యే వేముల వీరేశం

మొక్కలకు జీవం పోస్తే అవి మనుషులకు జీవితాన్నిస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చందుపట్ల గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వార్డులను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్లలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ ఫర్వేజ్, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, ఓగోడు పిహెచ్సి వైద్యాధికారి యోగ స్వీ, గ్రామ కార్యదర్శి ఎం సూర్యప్రకాశ్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

'ఆ పోలీసులను విధులనుండి తొలగించాలి'

నవతెలంగాణ తుంగతుర్తి



సైబరాబాద్ పరిధిలోని షాద్‌నగర్ పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత, భీమయ్యల కొడుకు జగదీష్‌ను దొంగతనం ఆరోపణ కేసులో పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి తన కొడుకు ముందే బాధితురాలు అయిన మహిళపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ల రవికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దొంగతనం ఆరోపణలపై ఎటువంటి దర్యాప్తు చేయకుండానే దళిత మహిళలపై థర్డ్‌డిగ్రీ ఘటనకు పాల్పడిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని, పోలీస్ సిబ్బంది రఫీ, మోహన్ లాల్, కరుణాకర్, అఖిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధ్యులను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేష్, బొజ్జ సాయికిరణ్, మధు, మల్లికార్జున్, మధు, నితిన్, మధు, ప్రసాద్, బన్నీ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ కార్యదర్శిగా వెంకటేశం బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యవసాయ మార్కెట్ కమిటీ అవంతిపురం మిర్యాలగూడ. ఉన్నతశ్రేణి కార్యదర్శి గా ఈ. వెంకటేశం సోమవారం బాధ్యతలు స్వీకరించారు హైదరాబాదులోని గడ్డి అన్నారంలో పనిచేసిన ఆయన బదిలీపై మిర్యాలగూడ కు వచ్చారు.ఇక్కడ పనిచేసిన కె.శ్రీధర్ హుజూర్నగర్ కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శి వెంకటేశం ను టీఎన్జీవోస్ మార్కెట్ ఉద్యోగస్తుల రాష్ట్ర అధ్యక్షులు చిలక నర్సింహారెడ్డి, ముక్రం, బి మధుబాబు ఉమామహేశ్వర్, ఈగ నరసింహ ఉద్యోగస్తులు స్వాగతం పలికారు.



డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలి

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంరోజున మండల కేంద్రంలోని డిండి ఎత్తిపోతల పథకం డి పి ఆర్ వెంటనే అమలు చేయాలని ఈనెల 9న నల్లగొండలో జరుగు జిల్లా సదస్సు జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ప్రచార జీపు యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీచింతపల్లి మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు, పీఏపల్లి మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్ ,యాదయ్య ,ఎండి సర్దార్ ,ఏర్పుల మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా కృషి చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

ప్రభుత్వ పాఠశాలల ద్వారా గుణాత్మక విద్యను అందించిఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు.సోమవారం అయన నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం ఎర్ర చెరువు తండా ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయుడు నరసయ్యతో కలెక్టర్ మాట్లాడారు. అంతేకాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారా ? ఎంతమంది పిల్లలు ఉన్నారని అడిగారు . ప్రైవేట్ పాఠశాలలకు



ఎంతమంది వెళ్తున్నారని ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలలను సక్రమంగా నిర్వహించాలని, ఎక్కువమంది విద్యార్థులు పాఠశాలల్లో చేరే విధంగా ఉపాధ్యాయులకు కృషి చేయాలనిసూచించారు.తదుపరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ కింద పైలెట్ ప్రాజెక్టు తిరుమలగిరి సాగర్ మండలాన్ని ఎంపిక చేసింది. దీనిలోభాగంగా చింతలపాలెం సందర్శించారు. ఈసందర్భంగారైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు కాస్తు కబ్జాలో ఉంటే వారి పొలం దగ్గర్నే వారుఉండాలన్నారు.రేపటినుంచి సర్వేయర్లు వస్తారు అని అన్నారు. దాని ప్రకారం ప్రతి ఒక్కరికి పట్టా పాస్ పుస్తకాలు అందుతాయి అన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా మీ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని కూడా అన్నారు.

బోడెపురి ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా మధిర మాజీ ఎమ్మెల్యే బోడెపురి వెంకటేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వెంకటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మధిర ఎమ్మెల్యేగా, సీపీఐ(ఎం) శాసనసభాపక్ష నాయకుడిగా పనిచేసిన వెంకటేశ్వరావు అసెంబ్లీలో ప్రజా సమస్యలపై అనేకసార్లు ప్రజల వానిని వినిపించారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాజెక్టుల ఏర్పాటు కోసం అనేకసార్లు పాలకులపై ఒత్తిడి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు,మేదరమట్ల



వెంకటేశ్వరరావు,మట్టిపల్లి సైదులు, కోట గోపి, నగారపు పాండు,జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, మేకన పోయిన శేఖర్, ధనియాకుల శ్రీకాంత్, జిల్లపల్లి నరసింహారావు, కందాల శంకర్ రెడ్డి, దేవారం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు వల్లపు దాసు సాయికుమార్, కామల్ల లింగయ్య పాల్గొన్నారు.

బంగారం దొంగతనం నెపంతో...

దళిత మహిళ పై పోలీసుల థర్డ్ డిగ్రీ

- విచారణ పేరుతో వివస్త్రను చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బంగారం దొంగతనం చేసిందనే నెపంతో దళిత మహిళా సునీత పై షాద్‌నగర్ రాంరెడ్డి మరో నలుగురు పోలీసులు రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్ కు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించి నానారకాల చిత్రహింసలకు గురిచేసిన పోలీసులను తక్షణమే డిస్మిస్ చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను, పాలడుగు నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ దొడ్డి కొమరయ్య భవనంలో విలేకరులతో మాట్లాడుతూ.... దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిందనే నెపంతో రాత్రి 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ కు పట్టుకొచ్చిన పురుష పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి మరీ కర్రలతో కొట్టారన్నారు. షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు నలుగురు పోలీసులు దొంగతనం పేరు మీద తన భర్త భీమయ్యను మొదట్లో కొట్టి వదిలేసి తన చిన్న కుమారుడుతొమ్మిదో తరగతి చదువుతున్న జగదీష్ ను సైతం కర్రలతో కొట్టారని చెప్పారు. ఒకే కుటుంబంలో భర్త, భార్య కుమారుడు ముగ్గురిని వదలకుండా చితక



బాధారన్నారు.బాధిత దళిత మహిళను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక స్త్రీగా తాను చెప్పలేని చోట కొట్టారని చెప్పారు. దెబ్బలు తట్టుకోలేక దాహం వేస్తే నీళ్లు తాగించి మరీ కొట్టారని బూటు కాళ్లతో తొక్కి బెల్ట్‌లతో చితకబాదారని తెలిపారు. నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడు జగదీష్‌ను చిత్రహింసలు పెట్టారని ఆరోపించారు. ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారని తెలిపారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుందని తెలిపారు. దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిఐ రామ్ రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి, పాల్గొన్నారు.

ప్రజావాణిలో 90 దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి 90 దరఖాస్తులను స్వీకరించామని కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులలో ఎక్కువగా రెవెన్యూ శాఖ 59 దరఖాస్తులు, జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ 10, పంచాయతీ శాఖ 7, విద్యాశాఖ 3, జిల్లా పరిషత్ 2, జిల్లా ఉపాధికల్పన 2, మున్సిపాలిటీ 2, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, యువజన శాఖ, పోలీసు, నీటిపారుదల శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.



పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయొద్దని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలకేంద్రంలోని సర్వే నెం.255లోని సాగు భూముల్లో పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయొద్దని కోరుతూ కాంగ్రెస్‌కు చెందిన బాధితులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులుమాట్లాడుతూ పోలీస్ బెటాలియన్ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదన్నారు.తాము సాగుచేసుకుంటున్న భూముల్లో మాత్రం ఏర్పాటు చేయొద్దని కోరుతున్నట్లు చెప్పారు.మరోచోటికి బెటాలియన్ మార్చాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో చిలువేరు శంకర్,చిలువేరు రమేష్, చిలువేరు భిక్షమయ్య, చిలువేరు నర్సింహ,నెనావత్ జలంధర్ ఉన్నారు.

ఏఈఈ ఐశ్వర్యను అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-చండూరు

ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఫలితాలల్లో కనగల్ మండలం జి.ఎడవల్లి గ్రామానికి చెందిన చిలుకూరి ఐశ్వర్య సివిల్ ఇంజనీరింగ్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆమె చండూరు గాంధీజీ విద్యాసంస్థలలో పదవ తరగతి వరకు చదివింది. ఏఈఈ ఉద్యోగం సాధించినందుకు గాను పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు శాలువాను కప్పి జ్ఞాపకను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, తండ్రి చిలుకూరు వెంకటేశం, పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులపై ట్యాక్స్ ఎత్తివేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

భవన నిర్మాణ కార్మికులపై టాక్స్ ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా కోరారు.దండు మల్కాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం సోమవారం మల్కాజ్‌గిరి నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్‌తో కలిసి మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులు రోజువారీగా పని చేస్తున్నటువంటి సందర్భంలో లక్ష రూపాయల సరుకులు కొనుగోలు చేస్తున్నారన్నారు.ఈ సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు టాక్స్ రూపంలో జీఎస్టీ రూపంలో రూ.3వేలు పోతుందన్నారు.భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర శాసనం తీసుకురావడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయన్నారు..బోర్డులో పేరు నమోదు కార్యక్రమం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సులువుగా జరిగే పనులు కంప్యూటర్ నెట్ సిస్టం పెట్టి మీ సేవలో పేరు తెలుసుకోండని చెప్పడం వల్ల కార్మికులు తమ పనులను ఆపుకుని మీ సేవ చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వమే ఫిజికల్‌గా అర్హులైన వారికి వెల్ఫేర్ బోర్డు కార్డులు ఇవ్వాలని కోరారు.పెన్షన్ 60 ఏండ్లు పైబడిన వారికి రూ.7500 ఇవ్వాలని కోరారు. పిల్లలకు విద్యవైద్యం, కుటుంబంలో ఒకరికి చదువుకున్న వారికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్కాజ్‌గిరి నర్సింహ, ఉపాధ్యక్షులు బద్దుల మల్లయ్య, ఉపాధ్యక్షులు మల్కాజిగిరి గిరివర్ధన్, కమిటీ సభ్యులు చిలువేరు భిక్షపతి ,సీహెచ్.లింగస్వామి, బద్దుల నర్సింహ, దౌడి యాదగిరి, మల్కాజ్‌గిరి అంజయ్య, బోయ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE
HON'BLE SENIOR CIVIL UDGE:
MIRYALAGUDA,
NALGONDA DISTRICT
S.OP. No. 1 / 2024

Between:
Konakanchi Tirumala ...Petitioner
And
The MRO Damācheria,
To whomsoever it may concern ...Respondents

Please take notice that Petitioner Konakanchi Tirumala has filed Petition under section 372 of Indian succession act R/w, O VII RI of C.P. and to issue succession certificate in favor of petitioner. To declare the petitioner there are no other legal heirs to succeed to the properties of Deceased P. Venkateswara Rao, the suit schedule properties given below.

SCHEDULE OF PROPERTY

1) All that the Agriculture Land bearing Sy.No.317/ admeasuring Ac.2-00 Gts., situated at Damacherla Village, Mirayalguda SRO, Nalgonda Revanue District, and Bounded by:-
NORTH: Govt. Land.
SOUTH: Way.
EAST : Land of Kotireddy.
WEST: Land of A. Peddavenkulu

2) House bearing No. 3-249/A, an extent of two cents situated in damacherla village, in SC colony Sy. No.366, 367, and Bounded by:-
NORTH: Land Sy.No.127.
SOUTH: Way and others land.
EAST: Gramapanchyath Road.
WEST: Plot No. 136

3) Open site, an extent of one cent situated in damacherla village, in SC colony Sy.No.366, 367, and Bounded by:-
NORTH: House of Nukagunta Renuka.**SOUTH:** House of Yarlagadda Sreenu.
EAST : Gramapanchyath Road.
WEST: House of T. Lakshmi

The matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are any claims or objections they may be appear before the Hon'ble Court either in person or duly authorized advocate on 23.08.2024,
Hence if any person's or institution/s have any kind of objection or right on title or interest whatsoever, may hereby Notice to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the above petition on the 23 Day of August,2024 at 10-30 AM in the forenoon to answer the claim. Take Notice that in default of appearance the suit will be heard and determined in absence.

BY THE ORDER OF THE COURT.
Sd/-
M/S K.SURESH KUMAR SINGH
A. RAJANI KANTH GOUD
#1-1-251, ROAD NO.8, BALAJI NAGAR COLONY, NEAR MOHAN NAGAR, KOTHAPET, HYD
Ph.No: +91-9247313294

ధరణి పెండింగ్ ఫైల్స్‌ను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-చిట్యాల

ధరణి పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి చిట్యాల తహసిల్దార్ కృష్ణనాయక్ ను ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం సోమవారం చిట్యాలకు వచ్చిన ఆయన తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు, ధరణి ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయంలో అన్ని రికార్డులను క్రమ పద్ధతిలో నిర్వహించాలని, సిబ్బంది సైతం సకాలంలో కార్యాలయానికి హాజరు కావడమే కాకుండా, క్రమ పద్ధతిలో పని చేయాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ ఫైళ్ళు తక్కువగా ఉన్నందున రెండు, మూడు రోజుల్లో పూర్తిచేయాలని తహసిల్దార్ కు కలెక్టర్ సూచించారు .ఈ సందర్భంగా ఆయన ధరణి కేసులకు సంబంధించి ఎలాంటి కేసులు వస్తున్నాయని ,ధరణి సమస్యల పై ప్రజలు కార్యాలయానికి వస్తున్నారాఅని అడిగి తెలుసుకున్నారు . కార్యాలయంలోని రికార్డు గదిని తనిఖీ చేశారు .కార్యాలయానికి భూముల పని నిమిత్తం వచ్చిన వారితో కలెక్టర్ ముఖతా ముఖి మాట్లాడారు. మండలం లోని పెదకాపర్తికి చెందిన కిష్టయ్య తనకు రెండు గుంటల భూమి పాసుపుస్తకం లో తక్కువగా వచ్చిందని,ఆ సమస్య పరిష్కారం నిమిత్తం వచ్చానని కలెక్టర్ కు తెలిపారు.వెలిమినేడు గ్రామానికి చెందిన కే. మురళి కృష్ణ పిఓబి లో దరఖాస్తు నిమిత్తం కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. తహసిల్దార్ కృష్ణ నాయక్ తో పాటు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నాక్లయింట్ అయిన పజ్జూరి అలివేలు భర్త: సత్యనారాయణ, నివాసం: కతాల్‌గూడ (మామిళ్ళగూడ) SLBC నల్లగొండ టౌన్ & జిల్లా గారు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని బొల్లెద్దు లింగయ్య తండ్రి: ముత్తయ్య, నివాసం: నల్లగొండ టౌన్ & జిల్లా గారి వద్ద విక్రయ దస్తావేజు నెం: 18035/2023 ద్వారా ఖరీదు చేసిరి, సదరు బొల్లెద్దు లింగయ్య తండ్రి: ముత్తయ్య గారు సదరు షెడ్యూలు ఆస్తిని లోగా M/s శ్రీరాజలింగం డవలపర్స్ తరుపున ప్రొపరేటర్ అమంచి రాజలింగం, తండ్రి: దుర్గయ్య, నివాసం ఎల్.బి.నగర్, హైద్రాబాద్ గారి వద్ద విక్రయ దస్తావేజు నెం: 6402/2022 ద్వారా ఖరీదు చేసిరని తెలిపిరి సదరు దస్తావేజు ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది మరియు పజ్జూరి అలివేలు గారు ఏవిధమైన అన్యాక్రాంతములు చేయలేదని తెలిపినారు. సదరు ఆస్తిపై ఎవరికైనను ఏవిధమైన హక్కులు ఉన్నచో తగు సాక్ష్యాదారములతో నన్ను కలవగలరు.

షెడ్యూలు ఆస్తి:- నల్లగొండ టౌన్ & జిల్లా, కతాల్‌గూడ, శ్రీదుర్గ కాలనీలో గల నూతనంగా నిర్మించబడి, ఇంటినెంబర్ నిర్ణయించబడని ఇల్లు, ఇల్లుయొక్క కట్టుబడి విస్తీర్ణం 956. స్కేర్‌ఫీట్, స్థలం విస్తీర్ణం: 162.80 చదరపు గజములు, సర్వే నెంబర్‌లు: 522/11, 522/ఉ/1, 523/ఉ, 523/20, 522/అ, 522/ఇ, 523/ఇ, 522/25, 522/ఆ, 523/27, 522/ఉ/2, 522/ఋ, 523/2a, Plot No: 45 (పార్ట్), ఇందుకు హద్దులు:- **ఉత్తరం:**40.0 ఫీట్ల వెడల్పుగల రోడ్డు **దక్షిణం:** ప్లాట్ నెం: 46 **తూర్పు:** 40.0 ఫీట్ల వెడల్పుగల రోడ్డు **పడమర:** పార్ట్ ప్లాట్ నెం: 45

ఇట్లు
పి. ప్రవీణ్ బాబు
అడ్వకేట్
నివాసం: రామగిరి, నల్లగొండ టౌన్ & జిల్లా
సెల్: 9440334883

డిండి ఎత్తిపోతల పథకం కు డీపీఆర్ ను వెంటనే ఆమోదించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

డిండి ఎత్తిపోతల పథకం కు డిపిఆర్ ను ఆమోదించి , ప్రాజెక్టు పనులను పూర్తి చేయుటకు తగిన నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలండిమాండ్ చేశారు. ఈనెల 9న నల్లగొండలో నిర్వహించే సదస్సు ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు దేవరకొండ ప్రాంతాలకు సాగునూరు ఇవ్వడంలో పాలక పార్టీలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని మండపడ్డారు.2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, ఎట్టయ్యా, జక్కల అంజయ్య, రుద్రాక్ష సైదులు , రేవెల్లి నరష్ పాల్గొన్నారు.



మునుగోడులో..

చండూరు : నల్లగొండ జిల్లాలో చామ పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలంరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులసాధన కోసం జరిగే జిల్లా సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శికర్నాటి మల్లేశం,మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కకునూరి నాగేష్, అచ్చిన శ్రీనివాస్, టేకుమెట్ల కృష్ణ, కర్నాటి వెంకటేశం, ముసుకు బుచ్చిరెడ్డి, పెదగాని నరసింహ,బొబ్బల చంద్రయ్య, పసుపుల చెన్నయ్య, కర్నాటి యాదయ్య లక్ష్మయ్య,గాలయ్య పాల్గొన్నారు.

పబ్లిక్ క్లబ్ నూతన కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీమంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన వేణరెడ్డిలను నూరు భాషా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. సోమవారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ సెంటర్ లో ఉన్న ఏటు జెడ్ టైర్స్ షాపు వద్ద జరిగిన కార్యక్రమంలో నూరు భాషా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నూరు భాషా సంఘం నాయకులు షేక్. సైదా కాసిం, ఎండి. అఖిల్ బాయ్, ముజీబ్, ఎండి. రహమతుల్లా, సయ్యద్ ముస్తఫా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలీ, అయూబ్ ఖాన్, చెంచల శ్రీనివాస్ నాయుడు, కోడి సైదులు యాదవ్, బాలు గౌడ్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



దేవాలయాల అభివృద్ధికి కృషి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేవాలయ డివిజన ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మెన్‌గా ఏటుకూరి రమేష్, ఆరుగురు ధర్మకర్తలు మాగి కనకయ్య, శనగపాటి నాగమణి, బండ్ల నాగమణి, చెన్నుపాటి పుల్లయ్య, నెల్లూరు వెంకటేశ్వర్లు (అమ్మయ్యగారు), వెలిశాల హనుమాచారిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షుడు రమేష్‌ను, ధర్మకర్తలను ఆమె ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, నాయకులు బుర్రా పుల్లారెడ్డి,బుర్రా ప్రమోద్ రెడ్డి, బాబు నాయక్,బుర్రా నరసింహారెడ్డి,నాగుల్ మీరా, గొండ్రియల గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టెముక్కుల బాబు,నెల్లూరు వెంకటప్పయ్య, నెల్లూరి వినయ్, ఎటుకూరి సురేష్,గంగూరి శ్రీను, ముత్యాలరావు, వెంకటరమణ, వెంకటప్పయ్య, శేషయ్య, ఎమ్.వెంకటేశ్వరరావు, వై నరసింహారావు, ఎన్ నరసింహారావు, రవి, నాగేంద్రబాబు వేణు, ఎండోమెంట్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలి

- ఎమ్మెల్యే మందుల సామేలుకు వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టాలని జీఎంపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 2017లో గొర్రెల పంపిణీ పథకం ప్రవేశ పెట్టిందని, గొర్రెల కోసం డీడీలు కట్టిన 3,37,816 మంది గొల్ల కురుమలకు గొర్రెలు రావాల్సి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 80 వేల మంది ఒక్కొక్కరు రూ.43,750 చొప్పున డీడీలు తీసి రెండేళ్లుగా గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అసెంబ్లీలో తమ తరపున మాట్లాడి అమలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే మందుల సామేలుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపిఎస్ సభ్యులు వజ్జ వినయ్, కడారి లింగయ్య, గుండాల లింగయ్య, దొమ్మరబోయిన శ్రీను, బట్టు కొమరవెల్లి, కన్నెబోయిన రాములు, మిట్టగజం అంజయ్య పాల్గొన్నారు.



కళాశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తో పాటు ఇంటర్మీడియట్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ కేంద్రంలోని నెల్లిబండ తండా రోడ్లో ఉన్న గిరిజన బాలికల కళాశాల హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమలగిరి మండల ప్రజల విద్యార్థుల చిరకాల వాంఛ అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించగా జిల్లా మంత్రుల సహకారంతో వెంటనే కళాశాలను మంజూరు చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు డిడి లక్ష్మారెడ్డి, డీఐఈవో కృష్ణయ్య, నరసింహ, సునీల్ తిరుమలగిరి మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై. నరేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ పత్తే పురం సుధాకర్ పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రకటించాలని, అందుకు అనుగుణంగా ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆలేరు మండల కేంద్రంలో సోమవారం ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో వేణుకాంప్లెక్స్ ఆవరణలో రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ ఒకరోజు నిరసన నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఆలేర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు కలిగి ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో గెలుపొందిన రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కు సంసిద్ధంగా ఉన్నామని ప్రజలకు హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చినరని చెప్పారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని రకాల అర్హతలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరు రాజయ్య, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్యసీపీఐ పట్టణకార్యదర్శి , గొట్టి పాముల శ్రీనివాసరాజు, బొడ్డు ఆంజనేయులు, సిపిఐ మండల నాయకులు నమిలి సామి, పోతు ప్రవీణ్, చౌడబోయిన పరశురాములు, మాటూరు జానమ్మ, నిరసన దీక్షలో కూర్చున్నారు. ఒకరోజు దీక్ష ముగింపు సందర్భంగా రైతుసంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరు రాజయ్య నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. దీక్షకు మద్దతు తెలిపిన వారిలో అఖిలపక్ష నాయకులు పసుపునూరు వీరేశం , ఆర్ జనార్ధన్, మంగ నరసింహులు, కె మెడి ఉపలయ్య, కామిటికారి కృష్ణ, డాక్టర్ సౌజన్య, డాక్టర్ మురహరి, సముద్రాల సత్యం, బండి జంగమ్మ, బాంబే రవి మోత్కూర్ ఐలయ్య రచ్చ నరసింహులు, బేతి కృష్ణ హరి, పో రెడ్డి శ్రీనివాస్, జర్నలిస్టులు తిరునగిరి శ్రీనివాసు, ఎంబా నరసింహులు, ఎలుగల కుమారస్వామి, పి మాధవరెడ్డి, కే ఉపేందర్ పాల్గొన్నారు.



ఉచిత కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- దేవరకొండ

విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఎస్ ఎస్ వి వై వారి ఆర్థిక సహకారంతో చేపడుతున్న ఉచిత కంప్యూటర్ మరియు టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అన్నారు .సోమవారం శిక్షణ కేంద్రం ప్రారంభించి మాట్లాడారు .ప్రస్తుత సమాజంలో కంప్యూటర్ నేర్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పడాల రామయ్య ,బి .నాగేష్ రెడ్డి ,పి. నాగేంద్ర, నిహారిక ,లావుడి భాష ,ఎన్ .రవి ట్రైనింగ్ పాల్గొన్నారు.

సుంకనపల్లికి బస్సును పునరుద్దరించాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని సోమవారం గ్రామస్తులు సంతకాల సేకరణ జరిపారు. హైవే విస్తరణ పనుల సమయంలో బందు అయిన బస్సు పునరుద్దరణ కాకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు, గ్రామస్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించవలసి వస్తుందని అందువల్ల గతంలో నడిచిన సుంకనపల్లి సెటిల్ బస్సు ను పునరుద్దరించాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని గ్రామస్తులు కోరుతున్నారు.

అరగంట వ్యవది లోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలి

నవతెలంగాణ-పెద్దవూర

తల్లి పాలతోనే బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని పుట్టిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. సోమవారం తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మండలం లోని చలకుర్తి 01 అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.బిడ్డ శరీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ యాదమ్మ ఆశావర్కర్, ఏఎన్ఎం, ఆయా, గర్భినులు, బాలింతలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-నాంపల్లి

నేడు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాంపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఉదయం 10 గంటలకు స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, నూతన రేషన్ షాప్ ప్రారంభం చేసి ప్రజా యుద్ధ నౌక గద్దర్ మొదటి వర్ధంతి సందర్భంగా జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. . తదుపరి 12 గంటలకు ముష్టిపల్లి గ్రామంలో నూతన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, మధ్యాహ్నం 1:00 గంటలకు రేఖ్య తండా నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం, చిట్టెంపహాడ్ నుండి తిరుమలగిరి-మల్లపు రాజు పల్లి రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు.

స్వచ్ఛదనం ,పచ్చదనం పై మండల అధికారులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-పెద్దవూర



ఈనెల5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించేలా కృషి చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా, హౌజింగ్ పీడి రాజకుమార్ అన్నారు.సోమవారం మండలం కేంద్రంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. మండలంలో ఉన్న అన్ని గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమంలో ఐదు రోజుల పాటు ఒక యుద్ధంల కొన సాగించాలని సూచించారు. అదే విధంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమ చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా దుకాణదారులకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు.అనంతరం మినీ గురుకుల పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించి లో తరగతి గదులు, వంటగది,పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. మినీ గురుకుల లో 300 ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, కార్యదర్శి విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత్ రెడ్డి, మినీ గురుకుల ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతి, ఏపీఎం లలిత అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కు ముందు ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు పెరిక మునికుమార్ డిమాండ్ చేశారు. బీజేపీఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఎస్సీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపుమేరకు నల్లగొండ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బిజెపి ఎస్సీ మోర్చా నల్లగొండ మండల అధ్యక్షులు పోతేపాక శంకర్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పోతపాక సాంబయ్య, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్,బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పోతేపాక శంకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత ముత్యాల రావు, బాకీ నరసింహ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బీపంగిరాం,మహేష్, కందుకూరి సుధాకర్, శ్రీకాంత్,కిరణ్, కుమార్,గాలి శ్రీనివాస్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు తార,శాంతి స్వరూప్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సోమవారం ఎంపీడీఓ ఉమాదేవికి పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు పున్ రెడ్డి మంగారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పంచాయతీకార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పూరే ప్రభాకర్, ఉపాధ్యక్షులు మట్టపల్లి అంజిరెడ్డి, ఏసు వినతి పత్రం అంద జేసిన వారిలో ఉన్నారు.

కృష్ణా జలాలతో బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టును నింపాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



కృష్ణా జలాలు వృథాగా దిగువకు వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టి ,నాగార్జునసాగర్ నుండి పానగల్లు ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేసి బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును నింపాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, రేషన్ కార్డుకు సంబంధం లేకుండా రైతులందరికీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వం చెప్పినట్టుగా రైతులందరికీ లక్ష రూపాయల లోపు రుణమాఫీ కాలేదు వందకు ముప్పై శాతం మందికి మాత్రమే రైతు రుణమాఫీ అయిందని మిగతా 70శాతం మందికి చిన్న చిన్న ఉద్యోగాలు ఉన్న కారణంగా, రేషన్ కార్డు లేదనే కారణంతో రైతు రుణమాఫీ జరగలేదని తెలిపారు. షరతుల్లేకుండా రైతులందరికీ రుణమాఫీ డబ్బులు అందించే విధంగా చూడాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు అత్యధిక నిధులు తెచ్చి పెండింగ్లో ఉన్న ధర్మారెడ్డి ,పిల్లాయపల్లి కాలువలతో పాటు ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు , బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు సంబంధించిన కాల్వ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ మాజీ జిల్లా అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లా బాలకృష్ణ, శ్రీధర్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు విద్యార్థులు యువత దూరంగా ఉండాలని వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలు అనర్థాలు, ఆడపిల్లల రక్షణ, సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినులు సోషల్ మీడియా పట్ల జాగ్రత్త వహించాలన్నారు. సోషల్ మీడియాని కెరియర్ ఉపయోగం ఉండే విధంగా వాడాలన్నారు. విద్యార్థినిలకు రక్షణగా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం డ్రగ్స్ నిర్మూలన కోసం అహర్నిశలు కష్టపడడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులు డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బాగా చదువుకొని తల్లిదండ్రులకు, లెక్చరర్లకు, కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడ బోయిన మమత, వన్ టౌన్ ఎస్ఐ శంకర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. సుధారాణి, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, మల్లం మహేష్, రాష్ట్ర గర్ల్స్ కమిటీ సభ్యురాలు స్పందన, సంపత్ హర్షవర్ధన్, యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్,నర్మద తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ తీర్పు రాజ్యాంగ వ్యతిరేకం

- జాతీయ మాల మహానాడు అధ్యక్షులు తాళ్లపల్లి రవి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ తీర్పు రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీలకు రాజ్యాంగబద్ధమైన న్యాయం చేయాలని జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పును పునర్ పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. గతంలో ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల ధర్మాసనం ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకోకుండా 6 గురు జడ్జిల రాజ్యాంగ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకొని తీర్పును రాజ్యాంగానికి విరుద్ధంగా ఇచ్చారని పేర్కొన్నారు. ఆర్టికల్ 341 ను సవరణ చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదని రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఆర్టికల్ 341, 342లో ఏవైనా మార్పులు చేసే అధికారం రాష్ట్రాలకు రాజ్యాంగం ఇవ్వలేదని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రాజ్యాంగ మార్పులు చేయాలని నిర్ణయం తీసుకోవాలంటే రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖల సైదులు, చింతపల్లి లింగమయ్య, అద్దంకి రవీందర్, చింతపల్లి బాలకృష్ణ, తెలగమల యాదగిరి, చలి చీమల యాదగిరి, పెరుమళ్ల ప్రమోద్, మేడిపల్లి లక్ష్మణ్, భూతం అర్జున్, శంకరయ్య గండమల్ల శ్రీను, వల్కి వెంకన్న, బెల్లపు బాల శివరాజు, శ్రీను, బొల్లు సైదులు, వల్కి క్రాంతి కుమార్, నరసయ్య, విజయ్, సురేష్, నరేష్, సైదులు, నరసింహ, బొల్లు సైదులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

నవతెలంగాణ -కేతపల్లి

పరిసరాల పరిశుభ్రతతోనే 50శాతం జబ్బులు దరిచేరకుండా ఉంటాయని కేతపల్లి మండల ప్రత్యేక అధికారి డి నాగేశ్వరరావు అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు . అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు,తహసీల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అర్చన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు , ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమం చిట్యాల మండలము లోని అన్ని గ్రామ పంచాయతీ లలో సోమవారం నిర్వహించారు . ఉరుమడ్ల గ్రామ పంచాయతీ లో జరిగిన కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ , యంపిడిఒ ఎస్ పి జయలక్ష్మి పాల్గొన్నారు.

దేవరకొండ: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం స్వేచ్ఛదనం- పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ కమిషనర్ భాస్కర్ రెడ్డి సూచించారు. ప్రతి ఇంటికి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.



దేవరకొండ

అడవిదేవులపల్లి : మండలములోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం, పఛ్చదనం కార్యక్రమంలో బాగంగా సోమవారం మండలకేంద్రంలో 2కే రన్ నిర్వహించారు.అడవిదేవులపల్లి గ్రామ సమావేశం తదుపరి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్లాంటేషన్ చేశారు. విద్యార్థులతో స్వచ్ఛదనం పచ్చదనం- ఆరోగ్యానికి మూలధనం, ప్లాస్టిక్ వద్దు కాటన్ ముద్దుఅని అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.కరుణాకర్ రావు , ఎంపీవో ఎండ్ మోహసిన్ బిన్ అహ్మద్ , స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎల్ వరలక్ష్మి , ఏపిఒ ఎల్ సూరనాయక్ , ఏపిఎం శేషయ్య , దుర్గయ్య , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ , బండి నాగేశ్వరరావు , బండి నరసింహారావు , తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు పెట్టే ఆహారాన్ని, వంటశాలను, కూరగాయలను పరిశీలించారు. వంటలు బాగో లేకపోవడంతో వంట వండే వారిని తీసివేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. సోమవారం రోజు మెనూలో భాగంగా ఇచ్చే అరటిపండు, కోడుగుడ్డు పెట్టడం లేదని విద్యార్థులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయగా వెంటనే రాష్ట్ర గురుకుల సెక్రటరీ తో ఫోన్ లో మాట్లాడి ఇట్టి విషయాన్ని తెలియజేశారు.

జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయట వ్యక్తులు వచ్చి అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై క్రాంతి కుమార్ హైస్కూల్ ని సందర్శించి పోలీసువారి హెచ్చరిక బోర్డులను పెట్టించి ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ నార్కట్ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లోపలికి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు మాత్రమే ప్రవేశం ఉందని బయటి వ్యక్తులు ఎవరికీ కూడా స్కూలు ఉన్న సమయంలో కానీ, సెలవు ఉన్న సమయంలో కానీ ఎట్టి పరిస్థితుల్లో ప్రవేశం లేదని ఒకవేళ ఈ హెచ్చరికను కాదని లోపలికి గోడ పైనుంచి కానీ ,గేటు పైనుంచి కానీ ప్రవేశించిన వారికి కేసులు తప్పవని గట్టిగా హెచ్చరించారు. అదేవిధంగా వాలీబాల్ ఆట , క్రికెట్ ఆట పేరుతో ప్రైవేట్ స్కూళ్ల, కాలేజీల విద్యార్థులు , యువకులు పాఠశాలలోకి ప్రవేశించి చేసే చెడు పనులపై నిఘా కోసం ఇద్దరు కానిస్టేబుల్స్ ని, ఒక హెడ్ కానిస్టేబుల్ ని రహస్యంగా నియమించినట్లు చెప్పారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల సంస్థ దామర ఉదయ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ , కానిస్టేబుల్స్, పాల్గొన్నారు.

కనకదుర్గ, ప్రజా వైన్స్‌లపై కేసులు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలో గత నెలలో వైన్ షాపులపై ఉమ్మడి జిల్లా ఫుడ్ సేఫ్టీ జోనల్ అధికారి వి.జ్యోతిర్మయి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి పి. స్వాతి తనిఖీలు నిర్వహించి మద్యం శాంపిల్లను ల్యాబ్ కి పరీక్షల నిమిత్తం పంపించగా అవి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా ఉన్నాయని, ల్యాబ్ రిపోర్ట్ లో నిర్ధారణ అయింది. దీంతో కనకదుర్గ వైన్స్, ప్రజా వైన్స్ కు నోటీసులు జారీ చేసి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి తెలిపారు. సోమవారం పలు వైన్ షాపులకు లైసెన్సు లేనందున నోటీసులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. మద్యం వ్యాపారస్తులు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ ను తీసుకోవాలని లేనిచో చట్ట ప్రకారం ఐదు లక్షల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు.

ఆటోమేటిక్ అల్లారం బెల్ అందజేసిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గతంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయినటువంటి ఉపాధ్యాయులు ఈదయ్య తన సొంత డబ్బులతో పాఠశాలకు ఆటోమేటిక్ అలారం బెల్లును సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావుకు ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా కృషి చేసినటువంటి ఉపాధ్యాయులు ఈదయకు పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో పాడుబడ్డ గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

గత ప్రభుత్వంలో కోట్లు వెచ్చించి గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్ భవనం నిర్మించారు. గాని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురాలేకపోయరని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ సక్రు నాయక్ ఆరోపించారు. సోమవారం అయినా ఎన్ జి కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్గొండ జిల్లా గిరిజన జనాభా ఎక్కువ గా ఉన్న జిల్లా గా పేరు ఉంది. గత ప్రభుత్వం నిరుద్యోగుల కోసం వై టి సి సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ ట్రైనింగ్ సెంటర్లో నిరుద్యోగులకు గ్రూప్ 1 గ్రూప్, 2 గ్రూప్ 4, ఎస్సై, కానిస్టేబుల్, టైలరింగ్, వృత్తి రీత్యా కోర్సులు ట్రైనింగ్ ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ అధికారుల నిర్లక్ష్యంతో కేంద్రాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురాలేకపోయారని పేర్కొన్నారు. దీంతో గిరిజన నిరుద్యోగులకు కోచింగ్ ట్రైనింగ్ సెంటర్ లేక ప్రవేట్ కోచింగ్ సెంటర్ ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, అశోక్ పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేసి రాష్ట్రంలో ఉన్న సంఘటిత అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ పట్టణ కమిటీ సమావేశం కాటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్మానం ప్రకారం వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గత ఆరు సంవత్సరాల క్రితం చేసిన తీర్మానాన్ని ఏ ఒక్క ముఖ్యమంత్రి అమలు చేయడం లేదని వారన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కాటయ్య,శీనివాస్, షేక్ నాగుల్, ఎస్ వీరయ్య, రాముడు పాల్గొన్నారు.

ఇదేమి పనితీరు కాంట్రాక్టర్ సాబ్...

- **రోడ్డు కింది భాగంలో పోయాల్సిన మట్టి నడి రోడ్డుపై పోస్తున్న వైనం..**
- **నడిరోడ్డుపై మట్టిని పోసి రోడ్డునంత డోజర్ తో నాశనం చేస్తున్నారు..**
- **ఇదేమిటని ప్రయాణికులు అడిగితే మాకు తెలుసులే అని సమాధానం చెబుతున్న తీరు..**

నవతెలంగాణ -మునుగోడు





మునుగోడు మండలంలోని కొంపెల్లి నుండి కొండాపురం గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్ పనితీరు ఏ రాయి అయితే ఏం..? పండ్లూడ కొట్టుకోవడానికి అన్న విధంగా ఉంది. గత సంవత్సరం క్రితం కొంపెల్లి గ్రామం కల్వకుంట్ల , కొండాపురం గ్రామానికి వెళ్లే డాంబర్ రోడ్డు పోసి రోడ్డుకు విరువైపులా మట్టి పోయకుండా వదిలేయడంతో ఎంతోమంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడ్డారు . ఇదిలా ఉండగా రోడ్డుకు ఇరువైపుల మట్టి పోసేందుకు రోడ్డు కింది భాగంలో మట్టి పోసి చదును చేయాల్సిన కాంట్రాక్టర్ నూతనంగా పోసిన డాంబర్ రోడ్డుపై మట్టిని పోసి డోజర్ తో సదువు చేయడంతో కాంట్రాక్టర్ పనితీరును చూసి ప్రయాణికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇదేంటని ప్రశ్నించే వారికి మాకు తెలియదా ఎలా చేయాలో అని అంటూ అడిగిన వారికి సమాధానం చెబుతున్నట్టు ప్రయాణికులు తెలుపుతున్నారు . కొత్తగా పోసిన రోడ్డును డోజర్ తో దెబ్బతిన విధంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు కు ఇరువైపులా రోడ్డు కింది భాగంలో పోసి మట్టిని చదును చేసే విధంగా కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇవ్వాలని ఆ రోడ్డు వెంట వెళ్లే వాహనాదారులు , వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

నడిరోడ్డు మీద మట్టి పోసి దోజర్ తో చదును చేస్తున్నారు.

పేరు వరుకుప్పల ముత్యాలు , సీపీఐ(ఎం)మండల సహాయ కార్యదర్శి...



కొంపెల్లి నుండి కల్వకుంట్ల , కొండాపురం గ్రామానికి వెళ్లేందుకు గుంతల మయంగా రోడ్లు ఉండడంతో మునుగోడు ఉప ఎన్నికలు ముగిసిన తరువాత డాంబర్ రోడ్డు ను పోశారు కానీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకుండా వదిలేయడంతో ఎంతోమంది ప్రమాద బారిన పడ్డారు . ఇన్ని రోజుల తర్వాత రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసేందుకు రోడ్డు కింది భాగంలో పోయకుండా నడిరోడ్డుపై మట్టిని పోసి డోజర్ తో సదును చేయిస్తున్నారు . ఏంది ఇలా చేస్తున్నారని అడిగితే మాకు ఎలా చేయాలో తెలుసులే అని సమాధానం ఇస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు దెబ్బ తినకుండా మరమతులం చేయించాలి .

ఎస్ఎల్బీసీ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలి

- **చిత్తశుద్ధితో ప్రభుత్వం హామీలను అమలు చేయాలి...**
- **సీపీఐ డిండి మండల నిర్మాణ కౌన్సిల్ లో పల్లా వెంకట్ రెడ్డి**

నవతెలంగాణ- డిండి



దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం ఎస్ఎల్ బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం డిండి మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పల్లా వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కేవలం కమిషన్ ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద శ్రద్ధతో కాలయాపన చేసి నల్లగొండ జిల్లా ప్రాజెక్టు లను గాలికొదిలేసిందన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తికి 300 కోట్లు, ఎస్ఎల్ బిసికి 800 కోట్ల నిధులు కేటాయించిన ప్రభుత్వం వీలైనంత త్వరగా పూర్తి చేసి రైతాంగానికి సాగు, తాగు నీరు అందించాలని కోరారు.ఈనెల 22,23,24 తేదీల్లో రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంనిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కేశవులు, లచ్చయ్య, నూనె వెంకటేశ్వర్లు, సోమిడి శ్రీనయ్య ఎలిమినేటి హుస్సేన్, గోరటి వెంకటయ్య, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, శాఖ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వంటేపాక ఎల్లమ్మ మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఒంటెపాక వెంకన్న నాలుగవ తరగతి పంచాయితీ రాజు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒంటెపాక సోమేశ్ మాతృమూర్తి ఒంటెపాక ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట నాయకులు రాజశేఖర్, సతీష్ , తాజేశ్వర్, అంబేద్కర్ , అంజమ్మ, వెంకన్న, సురేష్, గిరి తదితరులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నవ తెలంగాణ, మిర్యాలగూడ రూరల్:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పంచాయతీ కార్యదర్శి కోల సాయికుమార్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ధీరావత్‌తండాలో అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాల నుంచి ఇంజనీర్లుగా

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని ఏడుకోట్ల తండాలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఇంజనీర్లుగాఎంపికయ్యారు. తండాకు చెందిన ధీరావత్ పంతులాల్ బుజ్జి దంపతుల కుమారుడు చంద్రశేఖర్ ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ 2020 సంవత్సరంలో పూర్తి చేశాడు. ఆ తరువాత ఎంటెక్ కోర్సులో చేరగా అదే సంవత్సరం తండ్రి పంతులాల్‌కు పక్షవాతం రావడంతో ఏడాదిన్నరపాటు వ్యవసాయం చేశాడు. రోజుకు ఐదారుగంటల పాటు చదివి ఇంజనీరింగ్ ఉద్యోగానికి పరీక్ష రాయగా ఫలితాల్లో పంచాయతీరాజ్ ఏఈఈగా ఎంపికయ్యాడు. అదేవిధంగా ధీరావత్ బిచ్చాలు, ముత్యాలు దంపతులకు ఐదుగురు సంతానంలో నలుగురు కుమార్తెలు కాగా చిన్న కుమారుడు సైదులునాయక్ 2019లో బిటెక్ సివిల్ ఇంజనీర్‌గా పూర్తి చేసి కుటుంబపోషణ కోసం ప్రైవేట్‌గా పనిచేస్తూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు. ఇటీవల వెలువరించిన ఫలితాల్లో పంచాయతీరాజ్ ఏఈఈగా ఉద్యోగం పొందాడు. ఏడుకోట్లతండాకు చెందిన ఇద్దరు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్ కొలువులు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



పాఠశాలలో కళావేదిక నిర్మాణ పనులు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలం పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కళావేదిక నిర్మాణం పనులను ప్రారంభోత్సవం నిర్వహించారు. సుమారు రూ.2.50 లక్షలతో నిర్మించనున్న కళావేదిక నిర్మాణ పనులను పూర్వ విద్యార్థుల నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, రవీందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు లక్ష్మాజి, నాగార్జునరెడ్డి, లింగారెడ్డి, సార్ల వెంకన్న, జీడి బిక్షం, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, చైర్ పర్సన్‌లు శైలజ, స్వప్న, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు మరియు ఏఎన్ఎం ప్రశాంతి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహనా సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా వర్షాకాలం సీజన్లో పరిసరాలు పరిశుభ్రంగా లేనట్లయితే వివిధ రకాల అంటువ్యాధులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బోదకాలు వంటి వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు విద్యార్థులు ఈ విషయాన్ని అవగాహన చేసుకోవాలన్నారు పాఠశాలలోనూ మరియు తామ నివసించే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించి వ్యాధుల బారిన పడకుండా ఉండాలన్నారు వాష్ రూములు ఉపయోగించే సందర్భంలో కూడా కాళ్లు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు కార్యక్రమంలో ఆశ వర్కర్ అన్వర్ సుల్తానా పీడీ జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయులు కే రాజు మాధవి కరుణ జయప్రద అభిలాష తదితరులు పాల్గొన్నారు.రి

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం నమిల గ్రామంలో ఇటీవలబీజేపీ కార్యకర్త పండుగ రాజు తండ్రి పండుగ రాజయ్య మరణించగా సోమవారం కుటుంబానికి నేమిల గ్రామ బీజేపీ కార్యకర్తల తరపున రూ.15వేలను, బీజేపీ రాష్ట్రనాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ రూ.5వేలు, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాలశ్రీనివాస్ 25 కిలోల బియ్యం ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల ఉపాధ్యక్షుడు మాయ కోటి, రాజు,ౌమలి బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గవ్వల అనిల్, మాజీ సర్పంచ్ మేకల మమత రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మార్క శివ,వార్డుసభ్యులు మంత్రి రాజు, బజరంగ్‌దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్, నీలశేఖర్, జన్నె సిద్ధులు, వరిమల రాజు, మనీ సంపత్, సాయి, పరమేష్,రామ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

నవతెలంగాణ-నకిరేకల్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మీ, పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి. అనసూయ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో పిఓడబ్ల్యూ జిల్లా ఏడవ మహాసభలు బూరుగు లక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు, గృహహింస మరింత పెరిగిపోయాయన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమభాగస్వామ్యం కోసం గత అర్థ శతాబ్దంలో పిఓడబ్ల్యూ అనేక పోరాటం నిర్వహించిందన్నారు. మహిళలపై మనువాదన్ని ఒక్కొక్కటిగా వారి హక్కులను హరిస్తూ అణిచివేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంబిఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్, పిఓడబ్ల్యూ నాయకురాలు చైతన్య, మామి రోజు నాగలక్ష్మి, ప్రమీల, సువర్ణ, రజిత, సువార్త, రమాదేవి, ప్రవళిక పాల్గొన్నారు.

రూపా అశోక్ సుందర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దుబ్బారూప అశోక్ సుందర్ పుట్టినరోజు వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరీ రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్ తో పాటు పార్టీ శ్రేణుల సమక్షంలో ఆమె కట్ చేశారు. ఈ సందర్భంగా వారంతా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా చాడ కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల శ్రావణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నల్గొండ పట్టణంలోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి కిషన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అలుగుబెల్లి సైదిరెడ్డి, ఎర్రమద శంకర్ రెడ్డి, కర్నాటి మల్లేష్, కొండాపురం అరుణ్, కొప్పు మహేష్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కారు, బైకు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-అర్వపల్లి

అతివేగంగా కారు బైకును ఢీకొట్టడంతో వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. అర్వపల్లి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్(48) 104లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అర్వపల్లి నుండి. జనగాం రోడ్డు వైపు వెలుచుండగా అతివేగంతో కారు అతని ఢీకొట్టడంతో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ భార్య లింగంపల్లి అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలియజేశారు. మృతునికి ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారని తెలిపారు.

ఎందుకింత నిర్లక్ష్యం.. ?

- 2 నెలల కిందట చెప్పినా అలసత్వమా..
- నిర్లక్ష్యంగా ఉంటే ఏ స్థాయి అధికారులనైనా సస్పెండ్ చేయండి
- సంబంధిత ఉన్నతాధికారులకు, కలెక్టర్‌కు ఆదేశాలు
- వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

"నేను ఇరిగేషన్ మంత్రిగా ఉన్నా.. అధికారులు ఎందుకంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారు.. రెండు నెలల కిందట జరిగిన రివ్యూ మీటింగ్‌లో చెప్పినా అలసత్వం వహించారు.." అని అధికారులపై నేటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్‌హాల్లో సోమవారం కోదాడ, హుజూర్‌నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌పై ఎన్ఎస్పీ, ఆర్అండ్‌బీ అధికారులు, విద్య, విద్యాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. రెండు నియోజకవర్గాల రైతులు పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

ఎల్ 35 ట్రాన్స్‌ఫార్మర్ దొంగిలించబడిందని రైతులు మంత్రి దృష్టికి తీసుకు రాగా.. తాను ఇరిగేషన్ మంత్రిగా లేనప్పుడు రైతులే ఈ పనులన్నింటికీ డబ్బులు వేసుకుని పనులు చేయించుకునేవారని ప్రస్తుతం వాటికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. సాగర్ నుంచి అధిక ఫోర్స్‌తో నీటిని వదలాలని, దాని వల్ల చివరి భూముల వరకు నీరు అందుతుందని రైతులు చెప్పిన దానిపై.. మంత్రి స్పందిస్తూ.. నీళ్ల వదిలిపెట్టామని, సోమవారం మధ్యాహ్నం నుంచి ఎనిమిది వేల క్యూసెక్కుల నీరు వదులుతున్నారని తెలిపారు. రోజురోజుకీ ఎక్కువ నీటిని వదులుతామని, కాలువల ద్వారా అన్ని చెరువులూ నింపుకోవాలని రైతులకు సూచించారు. నిర్లక్ష్యంగా ఉంటే ఏ స్థాయి అధికారులనైనా సస్పెండ్ చేయండని సంబంధిత అధికారులకు, కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రెండు నియోజకవర్గాలలో రోడ్ల సమస్యల గురించి ఆరా తీశారు.

వైద్యశాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో డెంగ్యూ జ్వరాలు అధికంగా ఉన్నాయని చెప్పారు. కోదాడ ప్రభుత్వాస్పత్రిలో ప్లేట్లెట్స్ కౌంటింగ్ మిషన్ కావాలని సూపరింటెండెంట్ దశరథ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. శ్రీరంగపురం బాలాజీనగర్‌లో రెండు ఆరోగ్య కేంద్రాల భవన శంకుస్థాపన చేశారు కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దానికి డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. నిధులు లేకపోవడంతో నిర్మించలేకపోయామని తెలిపారు. మంత్రి స్పందిస్తూ.. అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, లక్ష్మీనారాయణ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, వైద్యాధికారులు, విద్యాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛదనం-పచ్చదనం



నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో వనమహోత్సవంలో స్వచ్ఛదనం పచ్చదనం నిర్వహించారు. ముందుగా గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించగా, అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛతనం పచ్చదనం ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఆ గ్రామ సామాజిక సేవా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, కారోబార్ సుగుణాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బొల్లెపల్లి గ్రామంలో స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీఓ దినాకర్ లు హాజరై, మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఈరోజు గ్రామాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి స్వచ్ఛదినం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు,విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరిఅర్బన్ : పట్టణ కేంద్రంలోని 23వ వార్డులో వార్డు పర్యటన చేసి నిలువ ఉన్న నీళ్లను శుభ్రపరిచి చెత్తాచెదారం ఉండకుండా పిచ్చి మొక్కలు తొలగించడం, బ్లీచింగ్ ఫౌడర్ చల్లించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డ్ కౌన్సిలర్ పడిగేల ప్రదీప్ రేణుక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నవీన్,వార్డు నాయకులు బండారు రవివర్ధన్, భూషపాకయాదగిరి, నువ్వులరాజు,పోకల నాగరాజు, మేడి భారతి, ఆర్పీ రాధా పాల్గొన్నారు.

మోత్కూర్ : మండలంలోని దాచారం గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేల్, మొక్కనునాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షిద్దాం మన కోసం కాదు రేపటి తరానికి బంగారు బాటలు వేద్దామన్నారు.అనంతరం అదే గ్రామానికి చెందిన సూరారం జానీ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.సింగిల్ విండోస్ డైరెక్టర్ ఆకుల వెంకటేశ్వర్లుకు రూ.5వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు వంగల సత్యనారాయణ,జిల్లా నాయకులు పైళ్లసోమిరెడ్డి,కాంగ్రెస్.అవిశెట్టి అవిలుమల్లు,కంచర్లయాదిరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి రాచకొండ బాలరాజు,నాయకులు,మెంట నాగేష్, కర్నే జ్యోతి వీరేశం, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే మందులసామేలు అన్నారు. సోమవారం అడ్డగూడూర్ మండలం పరిధిలోని డి.రేపాక గ్రామంలో స్వచదనం..పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కను నాటారు.అనంతరం వారు మాట్లాడుతూ : పర్యావరణాన్ని రక్షిద్దాం మన కోసం కాదు రేపటి తరానికి బంగారు బాటలు వేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ,ఎంపీడీఓ శంకర్, ఏపీఎం ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, పాఠశాలఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, కాంగ్రెస్ నాయకులు, లింగాల నర్సిరెడ్డి, పరుశరాము, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

రాజపేట: మండలకేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనంపై ర్యాలీ నిర్వహించారు. రాజపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కిషన్, పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ సరస్వతి కాలేజీ విద్యార్థులు ఉన్నత పాఠశాల విద్యార్థులు, యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం గురించి ర్యాలీలో విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సీఆర్పీ పారుపల్లి వెంకట్ రెడ్డి, అంగన్వాడీలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు రాజపేటలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా తల్లిపాల వారోత్సవాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, ప్రత్యేక అధికారి కిషన్, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి పార్వతి భారతి చంద్రకళ పాల్గొన్నారు.నెమిల -2 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ శోభ ఆధ్వర్యంలో గృహ సందర్శనలో భాగంగా బాలింతలకి గర్భిణులకు 0 నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లల గృహసందర్శన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ భరత్‌కుమార్, సెక్రెటరీ జమీల్ పాల్గొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బేగంపేట గ్రామపంచాయతీ పరిధిలో మూడు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామస్పెషలాఫీసర్ దేవమణి, స్కూల్ హెడ్మాస్టర్ వంశీధర్,ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, ప్రభావతి, వసంత పాల్గొన్నారు.